
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



1
వరంగల్ హనుమకొండ
జయశంకర్ భూపాలపల్లి జనగామ, మహబూబాబాద్ ములుగు
శుక్రవారం 06.01.2023



తుది ఓటర్ల జాబితా విడుదల

- హన్మకొండ జిల్లాలో 4,74,635మంది
- వరంగల్ జిల్లాలో 7,05,235మంది ఓటర్లు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కొత్తగా ఓటర్ల జాబితాను సవరించిన అనంతరం తుది ఓటర్ల జాబితాను హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టరేట్లలో వేరువేరుగా హన్మకొండ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్‌గాంధీ హనుమంతు, వరంగల్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. గోపి గురువారం విడుదల చేశారు. హన్మకొండ జిల్లాలో 4,74,635మంది ఓటర్లున్నారని, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 2,66,825 మంది, పరకాల నియోజకవర్గంలో 2,07,810 మంది ఓటర్లున్నారని తెలిపారు. అలాగే వరంగల్ జిల్లాలో వరంగల్ తూ ర్పు, నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబం ధించి 7,05,235మంది ఓటర్లున్నారని తెలిపారు. ప్రత్యేక ఓటర్ల

హన్మకొండ జిల్లాలో...

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	థర్డ్‌జెండర్	ఎన్ఆర్ఐఓటర్లు	సర్వీస్	మొత్తం
పరకాల	1,02,019	1,05,788	3	3	152	2,07810
వరంగల్‌పశ్చిమ	1,32,761	1,34,053	11	78	71	2,66,825
మొత్తం	2,34,780	2,39,841	14	81	223	4,74,635

హన్మకొండ జిల్లాలో...

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	థర్డ్	సర్వీస్	మొత్తం
నర్సంపేట	1,08,019	1,10,271	03	340	2,18,293
వరంగల్‌తూర్పు	1,16,259	1,20,903	235	88	2,37,397
వర్ధన్నపేట	1,23,989	1,25,541	15	170	2,49,545
మొత్తం	3,48,267	3,56,715	253	598	7,05,235



జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా 1.1.2023 నాటికి 18 ఏండ్లు నిండిన వారిని కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించగా, అ భ్యంతరాల అనంతరం తుది ఓటర్ల జాబితాను ప్రకటించా మని కలెక్టర్లు తెలిపారు. హన్మకొండ ఆర్‌డీఓ వాసుచంద్రతో పాటు బీజేపీ నేత రావు అమరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇవి శ్రీనివాస్, బిఆర్ఎస్ నేత ఇండ్ల నాగేశ్వర్‌రావు, సీపీఐ(ఎం) నాయకులు జి. ప్రభాకర్‌రెడ్డి, టీడీపీ నేత శ్యామ్‌సుందర్, వైఎస్సార్‌సీపీ నేత రజినికాంత్, ఎంఐఎం నేత ఫైజల్, తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ సర్వేక్షన్‌లో

జనగామ మున్సిపాలిటీకి అవార్డు

- మంత్రి కేటీఆర్ ప్రశంస

నవతెలంగాణ-జనగామ

స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా త్వరితగతిన అభివృద్ధి చెందుతున్న కేటగిరీలో జనగామ మున్సిపాలిటీ మూడవ స్థానంలో చోటు దక్కించుకుంది. అలాగే ఓడిఎఫ్ కేటగిరిలో ఉత్తమ ప్రతిభ కనబర్చింది. గురువారం రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కేటీఆర్, హైదరాబాద్ పురపాలక పరిపాలనశాఖ కమిషనర్, సంచాలకుల ఆధ్వర్యంలో సర్టిఫికెట్, అవార్డును జనగామ అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ జె. రజిత అందుకున్నారు.





బీఆర్ఎస్‌ను ప్రజల్లోకి

తీసుకెళ్లడమెలా... ?

- ఎమ్మెల్యేల మల్లగుల్లాలు !

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) స్థానంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అని నామకరణం చేసి జాతీయ పార్టీగా మార్చిన విషయం విధితమే. ఇప్పటి వరకు టీఆర్ఎస్ పేరు ప్రజల్లో విస్తృతంగా వినపడింది. మారిన బీఆర్ఎస్ పేరును ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలో తెలియక పార్టీ ఎమ్మెల్యేలు మల్లగుల్లాలు పడుతున్నారు. దీనికి తోడు మార్చిన పేరు రాష్ట్రంలో లాభిస్తుందా ? నష్టం చేస్తుందా ? అనే విషయం పార్టీ శ్రేణుల్లో చర్చ సాగుతోంది. ఈక్రమంలో బీఆర్ఎస్ ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యేలు వ్యూహరచన చేస్తున్నారు. బీఆర్ఎస్ పేరిట విరివిగా కార్యక్రమాలు నిర్వహించడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. తొలుత కుల సంఘాలతో ఆత్మీయ సమ్మేళనాలు, లబ్ధిదారులతోనూ సమావేశాలకు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. యువతకు ఆటల పోటీలు నిర్వహించడం వంటి కార్యక్రమాలతో ప్రజల్లో చొచ్చుకుపోవడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఎమ్మెల్యే ఎన్నికలకు ఏడాది మాత్రమే ఉండడంతో ఎమ్మెల్యేలు ప్రజల్లోకి దూసుకుపోవడానికి వివిధ కార్యక్రమాల రూపకల్పన చేస్తున్నట్లు తెలిసింది. ప్రతి ఎన్నికల్లోనూ సీఎం కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్‌ను వినియోగించుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. కాగా బీఆర్ఎస్ నామకరణంతో రాష్ట్రంలో సెంటిమెంట్ తగ్గి విజయావకాశాలపై ప్రభావం చూపుతుందేమోనన్న సందేహాలు ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పలు ప్రతిపక్ష పార్టీలు సైతం విమర్శిస్తున్నాయి. ఇదే అంశం నేడు హాట్ టాపిక్‌గా మారింది. ఈక్రమంలో ఆయా నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలను బీఆర్ఎస్ రూపొందిస్తోంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్లను జారీ చేస్తున్నది. కులాలవారీగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరించి వారిని తమవైపు బలంగా నిలబడేలా జాగ్రత్తలు తీసుకోవాలని భావిస్తున్నారు. లబ్ధిదారులతో సమావేశాలను ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై పెద్ద ఎత్తున ప్రచారం చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. యువతను తమవైపు తిప్పుకోవడానికి వివిద క్రీడాంశాలకు సంబంధించిన టోర్నమెంట్లు నిర్వహించాలని పార్టీ నాయకత్వం భావిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంతో మేలు పొందిన ప్రతి లబ్దిదారుడిని కలిసేలా కార్యక్రమాలను ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు రూపొందిస్తున్నారు. త్వరలోనే ఈ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పేరును ప్రజల్లో ప్రచారం చేయాలని ఇందుకు పార్టీ శ్రేణులను సైతం సమాయత్తం చేస్తున్నారు.

పక్కా కార్యాచరణ అమలు

- జిల్లాలో 25 బృందాలతో శిబిరాల నిర్వహణ : కలెక్టర్ భవేష్ మిశ్రా
- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలి : మంత్రి సత్యవతి రాథోడ్







నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో ప్రజలందరికీ కంటి వెలుగు శిబిరాల ద్వారా కంటి పరీక్షలు నిర్వహించేందుకు రూపొందించిన కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర గిరిజనాభివద్ధి, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఇల్లంద క్లబ్ హౌస్ లో జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి తో కలిసి కంటి వెలుగు శిబిరాల నిర్వహణ పై జిల్లా స్థాయి సమన్వయ, కార్యాచరణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కంటి వెలుగు శిబిరాలను పకడ్బందీగా నిర్వహిస్తూ ప్రజలందరికీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలను పంపిణీ చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. జిల్లాలో శిబిరాలకు సమీపంలోని మండల హెడ్ క్వార్టర్లో కంటి వెలుగు బందాల వారు నివాసముండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉదయం పూట గంట ముందు శిబిరాలు ఏర్పాటు చేయాలని, సాయంత్రం సైతం అదనంగా మరో గంట ఉండాలని సూచించారు. జిల్లాలో ఉన్న గ్రామాలు ఆవాసాలలో సైతం ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రపంచంలోనే ఇంత పెద్ద ఎత్తున కంటి పరీక్షల ఎక్కడా చేయడం లేదని ఈ అంశంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 100 పని దినాల వ్యవధిలో కంటి వెలుగు శిబిరాల నిర్వహించి, 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు చురుగ్గా పాల్గొనడమేకాకుండా కంటి వెలుగు క్యాంపులో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి లో ఇటీవల జిల్లా ఆసుపత్రి ప్రారంభించుకున్నామని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి వైద్య కళాశాల లో తరగతులు ప్రారంభమవుతాయన్నారు. పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, అవసరమైన వైద్యులు, ఇతర సిబ్బంది నియామక ప్రక్రియ చేపడుతుందని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాల సాధనకు చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న 241 గ్రామాల్లో 391 ఆవాసాలు, మున్సిపాలిటీలోని 30 వార్డుల్లో కంటి పరీక్షలు నిర్వహించేందుకు 25 బందాల ఏర్పాటు చేసామని తెలపారు. ప్రతి బందం లో 8 సభ్యులు ఉంటారని, వీరికి వాహనం, భోజనాలు, అవసరమైన సామాగ్రి సిద్ధం చేసామని తెలిపారు. ప్రైవేటులో కంటి పరీక్షలు నిర్వహించుకుని అద్దాలు తీసుకుంటే దాదాపు రూ.3000 నుంచి రూ.4000 ఖర్చు అవుతాయని, కానీ, కంటి వెలుగు ద్వారా ప్రజలకు ఉచితంగా అందిస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జిల్లా ఆస్పత్రి ప్రారంభించుకున్నామని, ఆయుష్ ఆసుపత్రి మంజూరు చేసుకున్నామని, వచ్చే సంవత్సరం ప్రారంభిస్తామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి వైద్య కళాశాల ప్రారంభమవుతుందని, అవసరమైన వైద్యులు నియామకం చేపట్టామని, పల్లె దవాఖానాలు బస్తీ దవాఖానాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా కషి చేస్తున్నామని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా అమలు చేయాలని కోరారు. అనంతరం గర్భిణులకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను మంత్రి పంపిణీ చేశారు. ఇటీవల జిల్లాలో నియమకామై విధుల్లో చేరిన 12 మంది మెడికల్ ఆఫీసర్లకు శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి, మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంకటరాణి సిద్ధు, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ బి రమేశ్ డీఎంహెచ్‌ఓ శ్రీరామ్, మండల ప్రత్యేక అధికారులు, జెడ్పిటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



పటిష్ట ప్రణాళికతో ముందుకు సాగాలి

- తెలంగాణ మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ సరోజినీదేవి

నవతెలంగాణ-గోవిందరావుపేట

విద్యార్థులు పటిష్టమైన ప్రణాళికతో చదువులో ముందుకు సాగాలని తెలంగాణ మోడల్ పాఠశాల జాయింట్ డైరెక్టర్ సరోజినీ దేవి అన్నారు. గురువారం తెలంగాణ ఆదర్శ పాఠశాల చల్వాయిలో జరుగుతున్న పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతుల నిర్వహణను సరోజినీ దేవి ఆకస్మికంగా తనిఖీ చేసి పదవ తరగతి విద్యార్థుల సిలబస్, నెలవారీ పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డ్‌లను పరిశీలించారు. వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ప్రణాలికతో చదవాలన్నారు. ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని చెప్పారు. జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నిజాముద్దీన్ పాల్గొన్నారు.



అంగన్‌వాడీ సెంటర్‌ను ఎంపీడీఓ తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ అన్నారం గ్రామపంచాయతీ పరిధి అంగన్‌వాడీ సెంటర్‌ను ఎంపీడీవో శంకర్‌నాయక్ గురువారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారం మెనూ ప్రకారం అందజేయాలని ఆయన సూచించారు. సమయానుసారంగా పిల్లలకు ఆటలు, పాటలు నేర్పించి వారికి మానసిక వికాసాన్ని కల్పించాలని సూచించారు. అనంతరం అన్నారం వన నర్సరీని పరిశీలించారు. లక్ష్యం మేరకు 100శాతం మొక్కలు పెంచాలన్నారు. పాలిథిన్ బ్యాగులలో మొలకెత్తని గింజలుంటే వాటి స్థానంలో తిరిగి విత్తనాలను విత్తాలని అనానరు. జూన్ వర్షాకాలం ప్రారంభం నాటికి హరితహారం కార్యక్రమానికి మొక్కలు సిద్ధంగా ఉంచాలని వన సేవకులను ఆదేశించారు. ఉపాధి హామీ ఎపిఓ రమేష్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వనిత , కారోబార్ రవీందర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : డీఎఫ్ఓ కృష్ణగౌడ్

- ఘనంగా జాతీయ పక్షుల దినోత్సవం





నవతెలంగాణ -తాడ్వాయి

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనం అభివద్ధికి కషి చేయాలని ములుగు డీఎఫ్ఓ కష్ణగౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో, మేడారంలో అటవీశాఖ అధికారులతో కలిసి జాతీయ పక్షుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పక్షి జాతి ప్రేమికులకు అడవులలోని వివిధ జాతుల పక్షులను చూపించి అవగాహన కల్పించారు. కాలుష్యం నేపథ్యంలో కొన్ని జాతుల పక్షులు అంతరించిపోతున్నాయన్నారు. కాలుష్య నివారణకు మొక్కలు పెంచాలని, పక్షుల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా అటవీశాఖ అధికారులతో కలిసి మేడారంలో విద్యార్థులకు, గ్రామస్తులకు, వనదేవతల దర్శనానికి వచ్చిన సందర్శకులకు గ్రీన్ మేడారం- క్లీన్ మేడారం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మేడారంలో సందర్శకులు వదిలేసిన విడిది పదార్థాలను సేకరించారు. ప్లాస్టిక్ రహిత మేడారంగా, గ్రీన్ మేడారంగా, క్లీన్ మేడారంగా తీర్చిదిద్దాలని అన్నారు. వన దేవతల దర్శనానికి వచ్చిన వారు ఎక్కడపడితే అక్కడ వ్యర్థ పదార్థాలను వదిలివేయొద్దన్నారు. మేడారాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎఫ్‌డీఓ జోగేందర్, ఏటూర్ నాగారం ఎఫ్‌డీఓ ప్రశాంత్ పాటిల్, అటవీ రేంజ్ అధికారులు చౌఖత్ అలీ, శిరీష మాధవి శీతల్, శ్రావణి, ములుగు జిల్లా డిఆర్‌ఓలు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక 'నవతెలంగాణ'





నవతెలంగాణ-గణపురం

నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక 'నవతెలంగాణ' అని గణపురం తహసీల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో అరుంధతి, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు పొట్ల నగేష్, వైస్ ఎంపీపీ అశోక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోలుసాని లక్ష్మీనరసింహారావు, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్‌గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నవతెలంగాణ దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించి వారు మాట్లాడారు. ప్రజల సమస్యలు వెలికి తీయడంలో నవ తెలంగాణ ఒక్కటే ముందుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వినయ్, సబ్ ఇంజనీర్. రజినీకాంత్. ఆర్ ఐ అంకుష్ మహమ్మద్. ఉపసర్పంచ్ పోతర్ల అశోక్ యాదవ్, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య, టీకేజీకేఎస్ జిల్లా కన్వీనర్ బత్తిని శివశంకర్ గౌడ్,కార్యదర్శి విజేందర్, నాయకులు తాళ్లపల్లి భాస్కర్ రావు,భైరగాని తిరుపతి గౌడ్, బీసీసెల్ మండల అధ్యక్షుడు. పోతర్ల మల్లికార్జున్,అయిత రమేష్, మాధవరావు,సలువాయి సురేష్, దివి వంశీ నాయుడు, హాఫిజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు వెలికి తీసేదే 'నవతెలంగాణ' : ఎస్సై అభినవ్

నవతెలంగాణ-గణపురం

ప్రజాల సమస్యలు వెలికి తీసే పత్రిక 'నవతెలంగాణ' ఒక్కటేనని ఎస్సై అభినవ్ అన్నారు. గురువారం స్థానిక పోలిస్‌స్టేషన్‌లో నవతెలంగాణ పత్రికను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక ను ప్రజలు ఆదరిస్తారన్నారు.

సీఐ భవనాన్ని ఎస్పీ ప్రారంభం



నవతెలంగాణ - ములుగు

జిల్లాలోని ములుగు పోలిస్‌స్టేషన్ ఆవరణలో పునరుద్ధరించిన సీఐ భవనాన్ని గురువారం జిల్లా ఎస్పి డాక్టర్ సంగ్రాంసింగ్ జి పాటిల్ ప్రారంభించారు. సరైన వసతులతో కూడిన భవనాలు ఉన్నప్పుడు అధికారులు, సిబ్బంది ఉత్సాహంతో పనిచేయగల్గుతారని అన్నారు. తద్వారా ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయన్నారు. సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చిన ప్రజలు కూర్చునేలా వెయిటింట్ హాల్, కుర్చీలు లాంటి సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఇందుకు కషి చేసిన సీఐ రంజిత్‌కుమార్, ఎస్ఐ ఓంకార్‌యాదవ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు సుధీర్ ఆర్ కేకన్, బి సదానందం, డీసీఆర్బీ డీఎస్పీ సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

మినీ మేడారం జాతర

పనులు పూర్తి చేయాలి : మంత్రి

నవతెలంగాణ-ములుగు

ఫిబ్రవరి ఒకటి నుండి నాలుగు వరకు జరిగే మినీ మేడారం జాతర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి సత్యవతి రాథోడ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మినీ మేడారం జాతర నిర్వాణపై జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, కలెక్టర్ ఎస్ కష్ణ ఆదిత్య, ఐటీడీఏ పీఓ అంకిత్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి మంత్రి మాట్లాడారు. ప్రతి సంవత్సరం మేడారం సందర్శకుల సంఖ్య పెరుగుతున్నదని అన్నారు. మినీ మేడారం జాతరకు నాలుగు నుండి ఐదు లక్షల మంది సందర్శకులు వచ్చే అవకాశముందని తెలిపారు. ఈసారి జరిగే మినీ మేడారం జాతరకు రూ.కోట్ల 8 లక్షలు కలెక్టర్ ప్రతిపాదనలు పంపారని, నిధులు మంజూరు చేస్తామని అన్నారు. మేడారం జాతరలో సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్టు చెప్పారు. సందర్శకులకు మంచినీటి సదుపాయంతో పాటు ఎలక్ట్రిసిటీ, మరుగుదొడ్లు, శానిటైజేషనతోపాటు మేడారం పరిసర ప్రాంతాలను మేడారం గద్దెల వద్ద పరిశుభ్రత పాటించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ధ్వంసమైన రోడ్లకు పనులు ప్రారంభించాలని అన్నారు. కొండాయి ఐలాపూర్ వంటి ప్రాంతాల్లో జరిగే మినీ జాతర ఏర్పాట్లకు నిధులు సమకూరుస్తామన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ గద్దల వద్ద చలువ పందిర్లు ఏర్పాటు చేసి, మ్యాటింగ్ చేయాలని, బంతి పూల దండలతో అలంకరణ చేయాలని సూచించారు. మినీ మేడారం జాతర విజయవంతం అయ్యేలా జిల్లా అధికార యంత్రాంగంకషి చేయాలన్నారు. అనంతరం జీవో 58 ప్రకారం పేదలకు ఇండ్ల పట్టాల పత్రాలను అందజేశారు. జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వై వి గణేష్, , జడ్పీ వైస్ చైర్మన్ బడె నాగ జ్యోతి, జిల్లా, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయర్, డిఆర్ఓ కే రమాదేవి, డిఆర్‌డిఓ నాగ పద్మజ, జిల్లా వైద్యాధికారి ఏ అప్పయ్య, డిపి ఓకే వెంకయ్య, మేడారం పూజారులు సిద్దబోయిన జగ్గారావు కాక కిరణ్, సమ్మక్క సారలమ్మ పూజారులు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాలు, షీటీమ్స్‌పట్ల అవగాహన

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం కొయ్యూరు పోలీస్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, షీటీమ్స్ పై కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా పోలీసులు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో సెల్ ఫోన్ వినియోగం తప్పనిసరి అయిందన్నారు. యువత జాగ్రత్తగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి గాని, అపరిచిత నెంబర్ నుంచి గాని ఎలాంటి కాల్స్ వచ్చినా జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ నేరాలు ఎక్కువైనందున మొబైల్ లో వచ్చే లింకులను పూర్తిగా తెలుసుకున్న తర్వాతనే ఓపెన్ చేయాలని సూచించారు. యువత తొందరపడి తప్పులు చేయకూడదని అన్నారు. బాలికలు అపరిచిత వ్యక్తులతో గానీ, ఒంటరిగా ఉన్నప్పుడు వారిపై అనుమానం వచ్చినప్పుడు కానీ, ఏమైనా ప్రమాదం జరిగినప్పుడు గానీ షీ టీంను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఏఎస్ఐ కుమారస్వామి, కానిస్టేబుల్ రమేష్, ఉమెన్ కానిస్టేబుల్ సౌజన్య, రోజ, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



నూతన వైద్యాధికారికి సన్మానం

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని బ్రాహ్మణపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో నతనంగా బాధ్యతలు చేపట్టిన వైద్యాధికారి నిఖిల్‌కుమార్‌ను గురువారం సిబ్బంది సన్మానించారు. అనంతరం వైద్యుడు మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు స్థానికంగా ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. నిఖిల్ కుమార్ గతంలో మంగపేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పనిచేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈ జయశ్రీ, ఫార్మసిస్టు స్వర్ణలత, స్టాఫ్ నర్స్ మౌనిక, ఎల్టీ రాంబాబు, ఏఎన్ఎంలు అరుణ, సోమలక్ష్మి, సీత, ఆశలు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్‌లు పట్టివేత

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని వేములపల్లి వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌లను గురువారం పట్టుకున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు. పరకాలకు చెందిన ట్రాక్టర్ ఓనర్ కేశెట్టి రాజేష్, డ్రైవర్ నర్సింగపూర్ గ్రామానికి చెందిన మెరుగు యుగేందర్, వరికోల్ గ్రామానికి చెందిన దొగ్గేల కర్ణాకర్ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుంటే పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక


2
జయశంకర్-భూపాలపల్లి, ములుగు, జనగామ
శుక్రవారం 06.01.2023




'కంటి వెలుగు'ను విజయవంతం చేయాలి

- మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ - ములుగు

జిల్లాలో కంటి వెలుగు రెండో దశ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు -2 అవగాహన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా జనవరి 18 నుండి ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కానుందని అన్నారు. 12వ తేది లోపు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు మండలాల వారిగా సమావేశాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమం మార్చి 30న ముగిస్తుందన్నారు. కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైతే అద్దాలు ఇవ్వడం, వారు తీసుకోవాల్సిన పోషకాహారాలు, జాగ్రత్తలు సూచిస్తారన్నారు. గ్రామాల వారిగా సర్పంచులు తప్పని సరిగా డప్పు చాటింపుల ద్వారా ప్రజలకు సమాచారాన్ని చేరవేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ పక్కన హ్యాబిటేషన్స్ ఉండి ఎక్కువమంది ప్రజలు ఉంటే అక్కడే క్యాంపు నిర్వహించాలని ఆదేశించారు ఎప్పటికప్పుడు అధికారులు ప్రజాప్రతినిధులు కార్యక్రమాన్ని పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి వైద్య కళాశాల ప్రారంభమవుతుందని, అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అనంతరం కలెక్టర్ కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ జిల్లాలో 1188 కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు 20 బందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండు లక్షల ఎనిమిదివేల మందికి కంటికి సంబంధించిన పరీక్షలు చేస్తామన్నారు. జడ్పి చైర్మన్ కుసుమ జగదీష్, రైతుబంధు సమన్వయ కమిటీ అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, ఐటీడీఏ పీఓ అంకిత్, అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్, డీఆర్ఓ కే రమాదేవి, డీఎంహెచ్ఓ ఎ అప్పయ్య, వైస్ చైర్మన్ బడె నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు కృషి చేయాలి : మంత్రి

ప్రభుత్వ బడుల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్‌తో కలిసి టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించి మంత్రి మాట్లాడారు. పదవతరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కషి చేయాలన్నారు. ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలున్నా ప్రభుత్వం దష్టికి తీసుకొస్తే పరిష్కరించడానికి సిద్ధంగా ఉందన్నారు. అనంతరం జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ మాట్లాడుతూ... ములుగు జిల్లా కేంద్రంలో ఈనెల 18 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చే వైద్య బందానికి గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలనికోరారు. జెడ్పిటిసిలు, ఎంపీపీలు కంటి వెలుగు కార్యక్రమాన్ని పర్యవేక్షించాలన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా అధ్యక్షులు హాట్కార్ సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు, ఉపాధ్యక్షులు ఉప్పస్వామి, జిల్లా కార్యదర్శి వి శ్యామ్ సుందర్, జిల్లా నాయకులు జి రాందేవ్,బి రమేష్, బి రామన్, పి రఘురామ్, బి గోపిసింగ్, ఎం శ్రీనివాస్, వి స్వామి పాల్గొన్నారు.



సేవాలాల్ సేన మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్ రావు

సేవాలాల్ సేన మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లుగా భూపాలపల్లి జిల్లా కన్వీనర్ భూక్య సురేష్ నాయక్ తెలిపారు. గురువారం మండలంలోని కొయ్యూర్ గ్రామంలో సేవాలాల్ సమీక్ష సమావేశం నిర్వహించి కమిటీని నియమించారు. అధ్యక్షుడుగా భూక్య రవినాయక్, ఉపాధ్యక్షుడుగా లాకావత్ తిరుపతినాయక్, ప్రధాన కార్యదర్శిగా దారవత్ సవేందర్ నాయక్, యూత్ మండల అధ్యక్షుడుగా భూక్య నరేశ్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా భూక్య రాజు నాయక్, మహిళా అధ్యక్షురాలుగా లౌడ్య రోజమ్మ రైతు సేవా అధ్యక్షుడుగా లాకావత్ రవి నాయక్ ఎన్నికయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వాలునాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మదుకర్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కీర్తిబాయి, ఉపాధ్యక్షురాలు పద్మ, మహముత్తరాం అధ్యక్షురాలు లక్ష్మీబాయి పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : పీఆర్‌టీయూ

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లావ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు రేగూరి సుభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కూసునపు కిరణ్ కుమార్ కోరారు. గురువారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో పీఆర్‌టీయూ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జెడ్పీ జీపీఎఫ్ పెండింగ్ సమస్యలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, తదితర సమ స్యలు పరిష్కారించాలని కోరారు. కొన్నేండ్లుగా ఉపాధ్యాయ పదోన్నతులు బదిలీలు లేక విద్యా ప్రమాణాలు కుంటుపడుతున్నాయన్నారు. వెంటనే బదిలీ లు, పదోన్నతులను చేపట్టాలన్నారు. అన్ని పాఠశాలలను మన ఊరు మనబడి కింద అభివృద్ధి చేయాలని కోరారు. ఎమ్మెల్యే స్పందించి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీనిచ్చినట్టు తెలిపారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందల రవీందర్ రెడ్డి, ఆలూరి రమేష్, మాజీ జిల్లా బాధ్యులు ఎల్లబోయిన విజయ్‌భాస్కర్, జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు విజయ, మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్, జిల్లా కార్యదర్శి స్వామి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

- పిఆర్టీయూ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు మానేశ్వర్‌రావు

నవతెలంగాణ -తాడ్వాయి



ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న మొట్టమొదటి బలమైన ఉపాధ్యాయ సంఘం పీఆర్టీయూ అని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు పాయం మానేశ్వరావు అన్నారు. గురువారం మండలంలోని కాటాపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పీఆర్‌టీయూ క్యాలెండర్- 2023ను కాటాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ జాఫర్ అలీ అధ్యక్షతన ఆవిష్కరించి వారు మాట్లాడారు. 75 వేల మంది సభ్యత్వం ఉన్న బలమన ఉపాధ్యాయ సంఘం తమదేనని అన్నారు. పదవ తరగతి ఫలితాల్లో ములుగు నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపడానికి తమ వంతు కృషి చేస్తున్నామని అన్నారు. త్వరలోనే ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎం చంద్రమౌళి ఎండి అక్బర్ బాషా, వి శ్రీనివాస్, జీవన్ లాల్, గద్దల నరసింహులు, పద్మజ, విద్యా రాణి వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హైదరాబాద్ సభ విజయవంతం కావాలి

- ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి



టీయూడబ్ల్యూజే (హెచ్ 143) రాష్ట్ర ద్వితీయ మహాసభలు విజయవంతం కావాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆకాంక్షించారు. ఈనెల 8న హైదరాబాద్ పఠాన్ చెరులో జరగనున్న యూనియన్ రాష్ట్ర ద్వితీయ మహాసభల గోడ పత్రికను గురువారం ఎమ్మెల్యే కాంపు కార్యాలయంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తడక రాజనారాయణతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో పురుడుపోసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ అభివృద్ధి దిశగా పయనించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ పేరుతో ట్రేడ్ యూనియన్‌గా మారి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరిస్తూ ఐజేయూతో కలిసి పనిచేయాలనుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం టీయూడబ్ల్యూజే హెచ్-143 రాష్ట్ర కార్యదర్శి తడక రాజ నారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అల్లం నారాయణ నేతృత్వంలో అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టులకు అక్రిడేషన్ ఇచ్చిన ఘనత టీయూడబ్ల్యూజే (హెచ్ 143) యూనియన్‌కి మాత్రమే దక్కుతుందన్నారు. కరోనా లాంటి విపత్కర సమయంలో జర్నలిస్టులను ఆదుకున్న ఏకైక యూనియన్ తమదేనని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు వంశీకష్ణ, కోశాధికారి మంతెన సమ్మయ్య, జిల్లా నాయకులు వెంకటేష్, ఎర్రం సతీష్ కుమార్, చెరుకు సుధాకర్, బొమ్మన బోయిన పథ్వీరాజ్, అమ్ముల తిరుపతి, బండ మోహన్, కొల్లోజు రంజిత్, మండల రాంబాబు, క్యాతం వెంకటేశ్వర్లు, చిరంజీవి, తోట శ్రీనివాస్, మధు, వలీ పాషా పూర్ణచందర్, ప్రవీణ్, ఇమ్రాన్, రాజు, రాజశేఖర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివద్ధిలో జెర్ణలిస్టుల పాత్ర కీలకం : జెడ్పీ చైర్మెన్

- జెడ్పీ చైర్మన్

నవతెలంగాణ - ములుగు



సమాజాభివద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలగమని ప్రతినిత్యం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య భారతిగా ఉంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువచేస్తూ నిత్యం కృషిచేసే జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని ములుగు జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు.తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్, ఇండియన్ జర్నలిస్టు యూనియన్ పదవ మహాసభలు హైదరాబాదులోని పటాన్ చెరువులోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈనెల 8వ తేదీన జరగనున్నాయన్నారు. ఈ సందర్భంగా ఈ మేరకు జెడ్పీ కార్యాలయ ఆవరణలో ములుగు జిల్లా కేంద్రంలోని పలువురు జర్నలిస్టులు జడ్పీ చైర్మన్ చేతులమీదుగా బహిరంగ సభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

ఇసుక రీచ్‌ల పట్టా భూముల సరిహద్దులు తనిఖీ చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ-ములుగు



గోదావరి నది పరివాహక ఏరియాలో ఇసుక రీచ్‌ల అనుమతులు ఉన్న పట్టా భూముల సరిహద్దులను తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర ఎస్. క్రిష్ణ ఆదిత్య సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐటీడీఏ పీవో అంకిత్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డి కాస్టింగ్ పర్మిషన్ ఉన్న పట్టా భూముల గోదావరి నదిలో వస్తే పర్మిషన్లు రద్దు చేస్తామని నది పక్కన వస్తే వాటికి డికాస్టింగ్ పర్మిషన్ ఇస్తామని అన్నారు. వెంకటాపురం మండలంలోని వీరభద్రవరం, రామచంద్రపురం, మంగపేట మండలం రమణక్కపేట గ్రామాలకు చెందిన సొసైటీల నుండి వివాదాస్పద దరఖాస్తులు వచ్చాయని వాటిని సమన్వయ పరుస్తూ వాటి వివరాలు తెలియ చేయాలని జిల్లా సహకార అధికారినిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వై వి గణేష్, డిఆర్ఓ రమాదేవి, జిల్లా ఏడి మైనింగ్ రామాచారి, డిసిఓ సర్దార్ సింగ్ , డిపిఓ వెంకయ్య, ఈ ఈ జగదీష్ తహసిల్దార్లు శ్రీనివాస్, సంజీవ , లక్ష్మణ్ , పేస కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రూ.15 లక్షల మంజూరుకు జెడ్పీ చైర్మెన్ హామీ

నవతెలంగాణ - ములుగు



వెంకటాపూర్ మండలంలోని రామానుజాపూర్, వెంకటాపూర్, నల్లగుంట గ్రామాలలో మహిళా సంఘాలకు భవన నిర్మాణాల కోసం గురువారం ఆయా మహిళా సంఘాల నాయకురాళ్ళు ములుగు జెడ్పీ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సంఘం భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నామని విన్నవించారు. స్పందించిన జెడ్పీ చైర్మన్ మహిళా సంఘాలకు ఒక్కొక్క సంఘానికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.15 లక్షల మంజూరుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవిందునాయక్, వెంకటాపూర్ ఎంపీపీ బర్ర రజిత సమ్మయ్య, జెడ్పీటీసీ గై రుద్రమదేవి,వెళ్తుర్ల పల్లె సర్పంచ్ జెగన్మోహన్‌రావు, మహిళా సంఘం నాయకులు శెట్టి మంజుల, మంతెన రమాదేవి, బండ్ల నాగరాణి, ఎండీ యాకూబి, దామసాని పద్మ సరూజన, తోట మాధవి, వుప్పు నిరోష, ముతుకూరి సరళ, విజయ, బీఆర్ఎస్ నాయకులు బాధం ప్రవీణ్, గదదాడు సునిల్, తుమ్మ మల్లారెడ్డి, వేను యాదవ్ తదతరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా విడుదల : తహసీల్దార్ అల్లం రాజకుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట



మృతి చెందిన వారి పేర్లను నోటీసుల ద్వారా నిర్ధారణ చేసుకొని తొలగించి, మండలంలోని అన్ని పోలింగ్ బూత్ కేంద్రాలలో ఓటర్ జాబితాను ప్రచురించినట్లు తాహసిల్దార్ అల్లం రాజకుమార్ తెలిపారు. గురువారం కొత్త ఓటర్ లిస్ట్ ప్రచురణపై తాసిల్దార్ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడం జరిగిందన్నారు. ఓటర్ జాబితా పై ఏమైనా సలహాలు సందేహాలు సూచనలు చేయాలనుకుంటే తమకు గానీ, నేరుగా రాజకీయ పార్టీలకు గానీ తెలపాలని సూచించారు. ఈ సమావేశంలో పలు రాజకీయ పార్టీల మండలస్థాయి నాయకులతోపాటు బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

'ఎంఎస్పీ అనుబంధ సంఘాల జాతీయ మహాసభ'

నవతెలంగాణ-చిట్యాల

ఈనెల 11న బెంగళూరులో జరిగే ఎంఎస్పీ అనుబంధ సంఘాల జాతీయ మహాసభను విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి జిల్లా కన్వీనర్ గట్ల రాజన్న కోరారు. గురువారం మండల కేంద్రంలో మండల కన్వీనర్ నేరెళ్ల ఓదేలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హలో మహాజన చలో బెంగళూరు మహాసభ విజయవంతం చేయాలని కోరారు. ప్రజలను మాయాజాలంలో పడవేసి అధికారంలోకి రావడం కోసం మతాలు, కులాల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారన్నారు. వీటిని తిప్పి కొట్టాలన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ శాతం పెంపు, మహిళలు, మైనార్టీలకు జనాభా ప్రతిపాదికన అన్ని రంగాల్లో అవకాశం కోసం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు తాము పనిచేస్తున్నామన్నారు. జిల్లా కోకన్వీనర్ నోముల శ్రీనివాస్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ గాజుల బిక్షపతి మండల నాయకులు నాయకులు రవి, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి : బెంగుళూరులో ఈ నెల11 న నిర్వహించే మహాజన సోషలిస్టు పార్టీ(ఎంఎస్‌పి) అనుబంధ సంఘాల జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఇంచార్జి అంబాల చంద్రమౌళి,జిల్లా కన్వీనర్ గట్ల రాజన్న లు పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలో సీనియర్ నాయకులు కల్లెపల్లి సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా కో కన్వీనర్ శ్రీనివాస్,నియోజకవర్గ ఇంచార్జి భిక్షపతి, మండల నాయకులు రామస్వామి, ప్రసాద్, కుమారస్వామి, సంపత్,భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది : బాబురావు

నవతెలంగాణ- ములుగు



పర్యాటక ప్రాంతం ములుగు నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నదని అదిలాబాద్ ఎంపీ బాబురావు సోయం తెలిపారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలో నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం అధ్యక్షతన బీజేపీ ములుగు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధులుగా నూతనంగా ములుగు నియోజకవర్గ పాలక్‌గా నియామకమైన ఎంపీ సోయం బాబురావు హాజరై మాట్లాడారు. రాబోయే రోజుల్లో ములుగు నియోజకవర్గంలో బీజేపీ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వెనుకబడిన ములుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా స్థానిక ప్రజాప్రతినిధులు సొంత ప్రయోజనాల కోసం ప్రజలతో ఆటలాడుతున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో పర్యాటకంగా, రహదారుల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయన్నారు. 7న బూత్ సమ్మేళన్ కార్యక్రమం ఉంటుందన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డ వర్చువల్ గా బూత్ స్థాయి నాయకులతో మాట్లాడతారని అన్నారు. నియోజకవర్గ కన్వినర్ సిరికొండ బలరాం, జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, ఇన్చార్జ్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజ్మీరా కష్ణవేణి నాయక్,రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి కష్ణ, మండల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ఒకరికి 13 నెలలు జైలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

దొంగతనం కేసులో వ్యక్తికి 13 నెలల జైలు శిక్ష పడిన సంఘటన మండల కేంద్రమైన తాడిచెర్లలో చోటుచేసుకుంది. కొయ్యూర్ ఎస్ఐ నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం తాడిచెర్ల వెంకటేశ్వర ఆలయంలో జరిగిన దొంగతనం విషయంలో ఆలయ కమిటీ ఛైర్మన్ దన్నపనేని అశోక్ రావు, పూజారి ప్రహ్లద్ శర్మ లు 2021 సెప్టెంబర్ 8న ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కరీంనగర్ జిల్లా రెకుర్తికి చెందిన తూర్పాటి మైస్య అలియాసిస్ మహేష్ పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా సాక్ష్యాలతో పోలీసులు మహేష్‌ను కోర్టులో ప్రవేశపెట్టారు. వాదోపావాదాల అనంతరం అడిషనల్ జూనియర్ సివిల్, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ జెడ్జి రామచందర్‌రావు నిందితుడు మహేష్‌కు 13 నెలల జైలు శిక్ష విధిస్తూ ఆదేశాలు జారీ చేసినటు బుధవారం ఎస్ఐ వెల్లడించారు. నిందితుడికి శిక్ష పడటంలో కషి చేసిన ఎస్ఐ నరేశ్, కాటారం సీఐ రంజిత్‌రావును భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అభినందించారు.



ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గూడవల్లి జయప్రకాష్ నలిని దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు శివశర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రముఖులు, రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సీమంతం

నవతెలంగాణ- తాడ్వాయి

అంగన్వాడి టీచర్ పోషణ్ అభియాన్ ప్రాజెక్టులో భాగంగా మండలం లోని గంగారం పరిధి బంజర ఎల్లాపూర్ (చౌలేడు) అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం రమణ గర్భిణి రమణికి సీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ విజయ హాజరై మాట్లాడారు. గర్భిణీలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. దీంతో తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంగన్వాడి కార్యకర్తలు పి. విజయ, బంజర ఎల్లాపూర్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం చంద్రమౌళి, ఉపాధ్యాయురాలు జయప్రద, ఉప సర్పంచ్ ఈసం వినోష, కళ్యాణ్, తల్లులు, బాలింతలు గర్భిణీలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అడ్వాలపల్లి క్రిడాప్రాంగణానికి స్థలం ఎంపిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని అడ్వాలపల్లి గ్రామంలో క్రీడా ప్రాంగణం స్థలం కోసం గ్రామ పంచాయతీ కార్యదర్శి సునీత యుద్ధప్రతిపాదికన ముందుకు అడుగులు వేసి ఖాళీగా ఉన్న స్థలాన్ని గుర్తించి మండలస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ హయంలో నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లకు కేటాయించ్చిన స్థలం పక్కన మిగులు స్థలం ఉన్నటు చెప్పారు. దీంతో గురువారం ఎట్టకేలకు తహసీల్దార్ జీవాకర్ రెడ్డి, ఎంపిడిఓ నరసింహమూర్తి, ఆర్ సరిత సంబంధిత స్థలాన్ని పరిశీలించి క్రిడా ప్రాంగణానికి కేటాయించినట్లు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

సమయ పాలన పాఠించాలి : ఎంపీఓ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని అంగన్‌వాడి కేంద్రాల్లో టీచర్లు, ఆయాలు సమయపాలన పాటించాలని ఎంపీఓ విక్రమ్‌కుమార్ ఆదేశించారు. గురువారం మండలంలోని వల్లేంకుంట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శి నరేశ్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అందించే పాలు, గుడ్లు, పప్పులు, నూనెలు, బాలామృతం తదితర పోషకాహారాలను అందించాలన్నారు. లబ్ధిదారులకు పోషకాహారాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. అంగన్‌వాడీటీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలండర్- 2023 ఆవిష్కరణ

నవతెలంగాణ-మంగపేట



మండల విద్యా వనరుల కేంద్రంలో గురువారం యూటీఎఫ్ క్యాలండర్-2023, డైరీలను ఎంఈఓ లకావత్ రాజేష్ కుమార్ ఆవిష్కరించారు. సంఘం జిల్లా కోశాధికారి పొడెం సమ్మయ్య, జిల్లా కార్యదర్శి ములుకాల వెంకటస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండం పురుషోత్తం, శ్రీరాముల సతీష్ కుమార్, నాగేశ్వర్ రావు, ఆగబోయిన వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మి, కళ్యాణి పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి : ఎంపీపీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయాలని ఎంపీపీ బి రాణీబాయిరామారావు కోరారు. గురువరాం భూపాలపల్లి ఇల్లందు క్లబ్‌లో నిర్వహించిన కంటి వెలుగు సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రి సత్యవతి రాథోడ్‌కు వినతి పత్రం సమర్పించి ఆమె మాట్లాడారు. ఉపాధి హామీ నిధులతో రాపల్లి కోట, బెగు ళూరు, సూరారం, బ్రాహ్మణ పల్లి నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. మండల కేంద్రం లోని చౌకిదార్ చౌరస్తాలో గ్రంథాలయ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు, గిరిజన బాలుర సంక్షేమ వసతి గృహం ముందు జాతీయ రహదారి వద్ద గిరిజన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.50 లక్షలు, ఉపాధి నిధులతో మహదేవపూర్ అంగడి చింత నుంచి హనుమాన్ దేవాలయం వరకు సీసీ రోడ్డుకు రూ.30 లక్షలు , చిన్న మసీదు నుంచి నూక లస్మన్న ఇంటి వరకు రూ.20 లక్షలు, గుడాల శ్రీనివాస్ ఇంటి నుంచి చౌకిదార్ అఫ్జాల్ ఇంటి వరకు సీసీ రోడ్డుకు రూ.20 లక్షలు, శివజల వాటర్ ప్లాంట్ నుంచి గిర్ని కిషన్ ఇంటి వరకు సీసీ రోడ్డుకు రూ.10 లక్షలు, శంశిర్ బెగ్ చౌరస్తా నుంచి ఇసాక్ హుస్సేన్ ఇంటి వెనుక కాలువ వరక సీసీ రోడ్డుకు రూ.10 లక్షలు మంజూరు చేయాలని కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని ఎంపీపీ తెలిపారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

- పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్‌గౌడ్

నవతెలంగాణ -తాడ్వాయి

పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని కాటాపూర్, బీరెల్లి కామారం, దామరవాయిలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్లతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పులి సంపత్ గౌడ్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులకు అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటారన్నారు. రైతుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. రైతులు మధ్య దళారులకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దన్నారు. ధాన్యం తేమ 17శాతానికి మించొద్దని వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ భవాని, డైరెక్టర్లు యానాల సిద్ధిరెడ్డి భాష బోయిన రమేష్, ఆనందం, సెంటర్ నిర్వాహకులు ఖలీల్ పాల్గొన్నారు.

10/10 జీపీఏ సాధించాలి : ఎస్ఎంసీ చైర్మెన్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఆదర్శ పాఠశాల విద్యార్థులు 10/10 జీపీఏ సాధించాలని ఎస్ఎంసి చైర్మన్ రేండ్ల సంతోష్ అన్నారు. గురువారం మండలంలోని చల్వాయి ఆదర్శ పాఠశాలలో రివిజన్ టెస్టులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నిజాముద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు షెడ్యూల్ ప్రకారం ముందుకు వెళ్లాలని కోరారు. ఈసారి రాష్ట్రంలో పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

'ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ -ములుగు

ములుగు జిల్లా లోని పాఠశాలల పరిశీలనకు విచ్చేసిన మోడల్ స్కూల్ తెలంగాణ జాయింట్ డైరెక్టర్ సరోజిని దేవి కి ఎస్టియు ములుగు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏళ్ళ మధుసూదన్, శిరుప సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ లో ఉన్న వివిధ సమస్యలపై ప్రాతినిధ్యం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మోడల్ స్కూల్ ల్లో గత 9 ఏళ్లుగా ప్రమోషన్లు బదిలీలు లేకుండా ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. అని చాలా ఏళ్లుగా ప్రభుత్వ ఖజానా లో ఉన్న ఉద్యోగుల సిపిఎస్ అమౌంట్లను తిరిగి వారి ఖాతాల్లో జమ చేయాలని,మోడల్ స్కూల్ ఉద్యోగులకు హెల్త్ కార్డ్ లు మంజూరు చేయాలని వారి వేతనాలు ట్రెజరీ ద్వారా చెల్లించాలని, హిందీ పిఎస్టి పోస్ట్ ను, అదేవిధంగా విద్యా హక్కు చట్ట ప్రకారం 30 మంది విద్యార్థుల కు ఒక టీజిటి నిష్పత్తి లో కొత్తగా టిజిటి పోస్ట్ లను మంజూరు చేయాలని కోరుతూ ప్రాతినిధ్యం చేయడం జరిగింది అని తెలిపారు..దానికి జాయింట్ డైరెక్టర్ స్పందిస్తూ ఇట్టి విషయాలను ఉన్నత అధికారులు దష్టికి తీసుకువెళతానని తెలిపారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక




మంత్రి ఎర్రబెల్లిని కలిసిన నగర మేయర్



నవతెలంగాణ-వరంగల్
నూతన ఆంగ్ల సంవత్సరం-2023ను పురస్కరించుకొని వరంగల్ మహా నగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి గురువారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

పదవ తరగతి పరీక్ష విధానంలో మార్పులు చేయాలి

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి సునీల్‌కుమార్



నవతెలంగాణ-వరంగల్
ఏప్రిల్ మొదటివారంలో జరగబోయే పదవ తరగతి పరీక్ష విధానంలో మార్పులు చేయాలని విద్యాశాఖను, రాష్ట్ర ప్రభుత్వాన్ని, తెలంగాణ ప్రైవేట్ టీచర్ ఫోరమ్ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షులు చంద్రగిరి సునిల్‌కుమార్ అన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గత మాదిరిగా 11 పేపర్లు కాకుండా,6 పేపర్లలో పరీక్షలను నిర్వహించడం అయోమయంలో పడేలా చేస్తుంది. పరీక్షలను సులభతరం చేసి, వ్యాసరూప ప్రశ్నలను తగ్గించి, ఎక్కువ మొత్తంలో అతి స్వల్ప ప్రశ్నలు ఇచ్చి,బిట్ పేపర్ లో కూడా బ్లూప్రింట్ ఆధారంగా అన్ని అధ్యాయల నుండి వచ్చేలా,అంతే కాకుండా భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పరీక్షలు ఒకేరోజు ఉండడం తో,3 గంటల సమయం చాలక విద్యార్థులు ఇబ్బంది పడే అవకా శం ఉన్నందన్నారు. ఈ రెండు పరీక్షలు వేరు వేరురోజున నిర్వహించాలన్నారు.అలాగే మిగతా పరీక్షలు కూడా రోజు విడిచి రోజుఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరం అయితే పరీక్షలను కొద్ది రోజులు వాయిదా వేసి, విద్యార్థులకు ప్రిపరేషన్ కు కాస్త సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు.సమావేశంలో ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల అశోక్, కష్ణ రెడ్డి, అనిల్ , సల్మాన్, పవన్, సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం



నవతెలంగాణ-నెక్కొండ
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇటీవల బదిలీ పై వెళ్లిన ఎంపీఓ రవి వీడ్కోలు సన్మానం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్ హాజరైప్రభుత్వ ఉద్యోగ బదిలీలు సహ జం ఈ మండలంలో రవి చేసిన పనులు మరువలేనివి. ఈ కార్యక్రమంలో వివి ధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

బయో మెడికల్ వేస్ట్ ప్రాజెక్టుతో తీవ్ర ఇబ్బందులు



నవతెలంగాణ-వేలేరు
మండలంలోని పీచరలో ప్రతిపాదిస్తున్న కామన్ బయో మెడికల్ వేస్ట్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ ప్రాజెక్టును ఏర్పాటు చేయడం ద్వారా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడతారని యూత్ నాయకుడు రఘు నాయకుల ప్రమోద్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీచర గ్రామంలో ఏర్పాటు చేస్తున్న బయో మెడికల్ వేస్ట్ వలన ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలోని సర్వే నెం.537/ఎ 1/2లో కామన్ బయో మెడికల్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ ప్రాజెక్టు ను ఏర్పాటు చేయడానికి తెలంగాణ పోల్యూషన్ బోర్డు స్టేట్ లెవల్ ఎన్విరాల్మెంట్ ఇంపాక్టు అసెస్మెంట్ అథారిటీ, పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు శాఖల అధికారులు ఈరోజు ఉదయం 11గంటలకు ప్రజాభిప్రాయ సేకరణ జరపడానికి గ్రామానికి వస్తున్నారని అన్నారు. బయో మెడికల్ ప్లాంట్ కు వ్యతిరేకంగా గ్రామస్థులంతా ఐక్యం గా ఉండి పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి గడ్డమీది శంకరయ్య, శ్రావణ్, శ్రీధర్ రెడ్డి, సుమన్, నవీన్, దార రాజు, హరీష్, రోహిత్ తదితరులు ఉన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-రాయపర్తి
ఉపాధ్యాయ యూనియన్ 2023 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో యూనియన్ అధ్యక్షుడు పొరుపల్లి సమ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి చిట్ల శోభారాణి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల ఎంపీపీ క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమ్మారెడ్డి మాట్లాడుతూ ఎంపీపీ చేతుల మీదుగా క్యాలెండర్ను ఆవిష్కరించడం సంతోషంగా ఉందని తెలిపారు. యూనియన్లోని ప్రతి ఒక్క సభ్యుడు యూనియన్ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు భాస్కర్‌రావు, ప్రవీణ్ రెడ్డి, స్వామి, రాజయ్య, పద్మావతి, ప్రభాకర్, దేవేందర్, రోజారాణి, శర్మ, నవమణి, లక్ష్మి, కోమల, ఫర్హతున్నిసా, ఎంఆర్సి సిబ్బంది యాకయ్య, రమేష్, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలు శిక్ష

నవతెలంగాణ-కాజీపేట
మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిలో ఒకరికి జైలు శిక్ష విధించినట్లు కాజీపేట ట్రాఫిక్ సిఐ రామకష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ పుష్ప రెడ్డి ఆదేశాల మేరకు కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిని గురువారం కోర్టులో హాజరు పరచగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కె.విద్యా సాగర్ రావు ఒకరికి జైలు శిక్ష విధించగా పరకాల సబ్ జైలుకు తరలించడం జరిగింది. మరో 10 మందికి 15400 జరిమానా విధించినట్లు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడపాలని, నిబంధన ఉల్లంగించిన వారిపై చట్టరీత్యా కఠినంగా చర్యల గురవుతారన్నారు.

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శ్రీకాంత్



నవతెలంగాణ-ఎల్కతుర్తి
యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా హింగే శ్రీకాంత్ ను యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ శివసేన రెడ్డి, ఆదేశాల మేరకు నియమిస్తూ, యువజన కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రేపల్లె రంగనాథ్, నియామక పత్రం అందజేయడం జరిగింది. యువజన కాంగ్రెస్ బలోపేతానికి కషి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన హింగే శ్రీకాంత్ మాట్లాడుతూ, తన నియామకానికి కృషిచేసిన హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రేపల్లె రంగనాథ్, కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మాజీ శాసనసభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మరియు ఎల్కతుర్తి మండల అధ్యక్షులు సుకినె సంతాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు, కతజ్ఞతలు తెలియజేశారు. యువజ న కాంగ్రెస్ బలోపేతానికి తనవంతు కషి చేస్తానని కాంగ్రెస్ కార్యకర్తలకు అనునిత్యం తోడుగా ఉంటానని తెలియజేశారు.

హన్మకొండ జిల్లా ఓటర్ల తుది జాబితా విడుదల



నవతెలంగాణ-సుబేదారి
హనుమకొండ జిల్లాలో తుది ఓటర్ల జాబితా ప్రకారం మొత్తం 4,74,635 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్‌హల్ నందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఓటర్ల తుది జాబితాను విడుదల చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో పురుషుల ఓటర్లు 234780 మంది, మహిళ ఓటర్లు 239841 మంది తో పాటు ఇతరులు 14 మంది ఉన్నారన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలంటూ అధికారగణం విస్తృతంగా ప్రచారం నిర్వహించడంతో నెల రోజుల వ్యవధి లో 8507 మంది కొత్తగా ఓరుగా నమోదయ్యారు. గతేడాది నవంబర్ 9న ప్రకటించిన జాబితా ప్రకారం 467209 ఓటర్లు నమోదయ్యారన్నారు. జాబితా నుండి 1081 మరణించిన, డబుల్ ఓటర్లను తొలగించామని అన్నారు. 8507మంది క్రొత్తగా ఓటరుగా నమోదు కాబడి తరువాత తుది ఓటర్ల జాబితా లో ఈ జనవరి 5 నాటికీ 474635 మంది ఓటర్లు జిల్లా లో నమోదు అయినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు వాసు చంద్ర,రాము , బీజేపీ అమరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఈ వి శ్రీనివాస్ రావు,తెరాస డా .నాగేశ్వర్ రావు,టీడీపీ శ్యామ్ సుందర్,వై ఎస్ ఆర్ సి పి రజినీకాంత్,ఎంఐఎం ఫైజ్, బిఎస్‌పి సారయ్య, సిపిఎం జి. ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయి అవార్డు



కమిషనర్ గొడిశాల రవీందర్‌కు అభినందలు

నవతెలంగాణ-వర్ధన్నపేట
వర్ధన్నపేట మున్సిపాలిటీ స్వచ్ సర్వేక్షన్-2022లో 15000 జనాభా కంటే తక్కువ కలిగిన విభాగంలో వేగంగా అభివద్ధి చెందుతున్న పట్టణంగా వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నిక కాగా గురువారం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు, డీఎంఏ సత్యనారాయణ చేతుల మీదుగా అవార్డును వరంగల్ ఆడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీవాకాడే, మున్సిపల్ కమిషనర్ గొడిశాల రవీందర్ అందుకున్నారు. స్వచ్ఛ భారత్ అభియాన్ పథకంలో వర్ధన్నపేట మున్సిపాలిటీ రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం దక్కించుకోవడంతో వర్ధన్నపేట పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలలో అతివేగముగా అభివృద్ధి చెందడమే కాకుండా స్వచ్ఛతను పాటించడంలో నిరంతరం కృషి చేస్తున్న వర్ధన్నపేట మున్సిపల్ పాలకవర్గం, అధికారులు క్రమశిక్షణతో పని చేసి స్వచ్ఛ స్వచ్ఛ కార్మికులను ప్రజలు అభినందిస్తున్నారు.

బీజేపీకి ప్రత్యామ్నాయం బీఆరెస్సే : ఎమ్మెల్యే సతీష్‌కుమార్

నవతెలంగాణ-భీమదేవరపల్లి
ప్రస్తుత దేశ రాజకీయాల్లో బిజెపికి ప్రత్యామ్నాయం బిఆర్ఎస్ పార్టీయేనని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. మండలంలోని కొత్తకొండలో గురువారం జరిగిన భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) విస్తృతస్థాయి సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు దేశమంతట ప్రవేశపెట్టేందుకు కెసిఆర్ కంకణ బద్దులై ఉన్నారన్నారు. తాను నా రోజుల్లో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బిఆర్ఎస్ పార్టీ సముచిత స్థానం పొందేందుకు కెసిఆర్ పక్కా ప్రణాళికలు తయారు చేస్తున్నారన్నారు ఉచిత విద్యుత్ పెన్షన్లు రైతుబంధు రైతు బీమా కళ్యాణ లక్ష్మి కేజీ టు పీజీ డబుల్ బెడ్ రూమ్ పథకాలు అన్ని రాష్ట్రాల ప్రజలు కావాలని కోరుకుంటు న్నారని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సమిష్టి కృషితో పార్టీ విజయం కోసం కషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, మండల పరిషత్ అధ్యక్షురాలు జక్కుల అనిత రమేష్, జిల్లా పరిషత్ ప్రాదేశికసభ్యులు వంగ రవి అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



వరంగల్ నగర అభివృద్ధికి బీజేపీ కృషి : రావు పద్మ



నవతెలంగాణ-కాజీపేట
వరంగల్ మహానగర అభివద్ధికి బిజెపి కట్టుబడి ఉందని కాజీపేట విజయవాడ రైల్వే లైన్ మధ్య ఎల్సి 60 వద్ద రెండు లేన్ల ఆర్వోబీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.50 కోట్లను సేతు బంధన్ పథకం కింద మంజూరుకు అంగీకరించిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేయాలని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్వోబీ నిర్మాణానికి కోట్ల రూపాయల నిధులను కేటాయించినందుకు కృతజ్ఞతగా ఫాతిమా నగర్ వద్ద నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి నాయకులు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా రావు పద్మ హాజరై నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. అనంతరం రావు పద్మ మాట్లాడుతు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజల ఇబ్బందులను పరిష్కరించడం కొరకు నిరంతరం పాటు పడతారని మరోసారి స్పష్టమైందని, తెలంగాణ రాష్ట్రంలోని కెసిఆర్ నాయకత్వంలో పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలను మాయ మాటలతో మోసం చేయడమే జరుగుతుందన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని, కేంద్ర పథకాలను అట్టడుగు స్థాయిలో ప్రజలకు తీసుకెళ్లడంలో అధికార టీఆర్ఎస్ విఫలమైందన్నారు. కాజీపేట-హైదరాబాద్ ఫాతిమా ఆర్వోబీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్తున్న నాయకులు నూతనంగా మంజూరైన డబుల్ రోడ్ ఆర్‌ఓబి నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున రావాల్సిన నిధులను, ఉతర్వులను వెంటనే విడుదల చేయించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇంచార్జ్ డాక్టర్ వి మురళీధర్‌గౌడ్, మాజీఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ నాయ కులు గూడూరు నారాయణరెడ్డి, కార్పొరేటర్లు గురు మూర్తి శివకుమార్, గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి, జిల్లాకి నాయకులు దేశినీ సదానందం గౌడ్, అర్పి జయంత్ లాల్, కొండి జితేందర్ రెడ్డి, డాక్టర్ విజయ చందర్ రెడ్డి డాక్టర్ అశోక్ రెడ్డి, కపిల్వాయి రవీందర్, రావుల కిషన్, బైరిశ్రవణ్, చిర్ర నర్సింగ్‌గౌడ్, తోపుచర్ల అర్చన మధుసూదన్‌రావు, చాంద్ పాషా, జైపాల్ రెడ్డి, కందగట్ల సత్యనారాయణ, మాలోత్ నాను నాయక్, ఓంప్రకాష్, అనిశెట్టి రంజిత్, శ్రీకాంత్, నవీన్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-వరంగల్
రవాణా రంగ కార్మికుల సంఘర్ష యాత్రను జయప్రదం చేయాలని ఆటో అండ్ ట్రాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ అడ్డ లో ఎం ఏ సలాం యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించా రు.అంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ జిల్లాలో ఆటో గూడ్స్ రవాణా స్కూల్ బస్సులో తదితర రంగాల్లో పని చేస్తున్న కార్మికులు చిన్న పాటి ఓనర్స్ బతుకు దెరువు కోసం ఈ రంగంలో జీవనం కొనసాగిస్తున్నారు. కానీ ప్రభుత్వాలు వారు సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని అన్నారు. వీరికి సంక్షేమ పథకాలు అమలు కావడం లేదన్నారు. వివిధ రకాలుగా వేధింపులకు గురి అవుతున్నారు. ఈ రంగంలో కార్మికులు బతకడం కష్టంగా మారిందన్నారు. సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, పెంచిన ఫైన్‌లు తగ్గించాలని ఏవైనా స్థలాలు అడ్డాలు ఏర్పాటు చేయాలని పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని అన్నారు. ఈనెల జనవరి 3న ఖమ్మం జిల్లాలో రవాణా రంగ కార్మికుల సంఘర్ష యాత్రను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సుంక్కరి వీరయ్య ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో యాత్రను ప్రారంభించారు. జనవరి 8న వరంగల్ జిల్లా పోచమ్మ మైదానంలో యాత్ర వస్తునందున రవాణారంగ కార్మికులు యాత్రను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఆటో, ట్రాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ మహబూబ్ పాషా మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో సుమారు ఒక లక్ష మంది వరకు రవాణా రంగంలోకార్మికులు పని చేస్తున్నారు. ఈ రంగంలో సంక్షేమ బోర్డు లేదు దీని ఫలితంగా చిన్న చిన్న ప్రమాదాలు ఏర్పడిన గాయపడిన అంగవైకల్యాలైనా అనారోగ్య పాలైన ప్రభుత్వాల నుండి ఎటువంటి సహాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని మోటార్ వాహనాల చట్టం ౨ 2019 సవరించాలని పని దగ్గర కాళీ స్థలాలూ ఉన్న చోట అడ్డలను ఏర్పాటు చేసే విధంగా ట్రాఫిక్ పోలీసులు సాకారం చెయ్యాలని అదే విధంగా 8న జరుగు సంగర్షయాత్రను కార్మి కులు జేయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం. సాగర్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఇనుముల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి సింగారపు బాబు, ఓబాబా, నాగరాజు, ఆముజాతూ, రైమత్ ల్లా, సాబీర్. ఇరుషన్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి : సీఐ



నవతెలంగాణ-కాజీపేట
సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని కాజీపేట సిఐ గట్ల మహేందర్ రెడ్డి అన్నారు. కాజీపేట ఫాతిమా నగర్ నందు గల సెయింట్ ఆన్స్ కాలేజ్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం గురువారం సిఐ మహేందర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశానుసారంగా సెయింట్ కాలేజీ స్టూడెంట్స్ కు సైబర్ క్రైమ్ నేరాల అవగాహన కల్పించడం జరిగింది. సైబర్ క్రైమ్ మోసాలు ఏ విధంగా జరుగుతాయో తెలియజేయడం జరిగింది. సెల్‌ఫోన్లలో వాట్సాప్, ఫేస్ బుక్ ఇన్స్టాగ్రామ్‌లను వాడకాన్ని తగ్గించి, సోషల్ మీడియాలోకి పంపించే లింకులను ఓపెన్ చేయవద్దని, డెబిట్, క్రెడిట్ కార్డ్‌కు అప్డేట్ చేసుకోవాలనే మెసేజ్లు, లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. ఆన్లైన్లో వస్తువులు అమ్మకానికి పెట్టి మోసపోవద్దన్నారు. సైబర్ నేరాలపై జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవికుమార్, సెయింట్ అన్స్ కాలేజీ స్టాఫ్ నవీన, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు

టీజీవో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సుబేదారి
తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం డైరీని బుధవారం హనుమకొండ జిల్లాలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హల్ లోపంచాయతీ రాజ్, గ్రామీణ అభివద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిలుగా మాజీ ఉప ముఖ్య మంత్రి ఎమ్ ఎల్ సి కడియం శ్రీహరి, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్,మేయర్ గుండు సుధారాణి వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ గోపి, రాజీవ్‌గాంధీ నుమంతు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల పక్షాన ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ జగన్‌మోహన్‌రావు, వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మురళీధర్ రెడీ, ఫణికుమార్, కోశాధికారి శాగ నారాయణ, హనుమకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, అన్ని శాఖల ప్రతినిధులు టిజిఓ కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఆవిష్కరణ సభను విజయవంతం చేశారు.

రెండవ విడత సమీక్ష సమావేశం



నవతెలంగాణ-వరంగల్
హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయం లో హన్మకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన వైద్య ఆరోగ్య కుటుం బ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు 2వ విడత కార్యక్రమ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్ ,గ్రామీణాభివ ద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్, కుడా చైర్మెన్ సుందర్ రాజ్ యాదవ్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, ఆరూరి రమేష్, వొడితెల సతీష్ కుమార్, జడ్పి చైర్మెన్ లు డాక్టర్ సుధీర్ కుమార్, గండ్ర జ్యోతి లతో కలిసి పాల్గొన్న నగర మేయర్ గుండు సుధారాణి హాజరైనారు. కార్యక్రమం లో హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు రాజీవ్ గాంధీ హన్మంతు,డాక్టర్ బి గోపి తదతరులు పాల్గొన్నారు.

ఎన్‌బీసీఎస్ మండల అధ్యక్షునిగా సదానందం



నవతెలంగాణ-శాయంపేట
మండలంలోని తహరాపూర్‌కు చెందిన మాచర్ల సదానందంను జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా నియమించినట్లు ఆ సం ఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ ప్రకటించారు. ఈ మేరకు ఆయన గురువారం ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా సదానం దం మాట్లాడుతూ బీసీల ఐక్యత కోసం ఎల్లవేళలా కషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్క, నాయకులు దేవరకొండ కొమరయ్య, చింతలభాస్కర్, బగ్గిరవి, రంగు మహేందర్, వినుకొండ శంకరాచారి, ఉప్పు రాజు, కూరాకుల రవికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఐదుగురు పేకాటరాయుళ్ళ అరెస్ట్

నవతెలంగాణ-కాజీపేట
పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి నగదును స్వాధీనం చేసుకున్నట్లు కాజీపేట సిఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన పూర్తి వివరాల మేరకు కాజీపేట ఎస్సై ప్రమోద్ కుమార్ పోలీసు సిబ్బంది వేణు, చలపతి, చారి లతో అధికారుల ఉత్తర్వు మేరకు కాజీపేటలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఎండి అక్తర్ పాష ఇంటి ముందు వరండాలో ఆరోగ్య రాజు,గులాం మహమ్మద్ షరీఫ్,సోమాని గోవిందు,ఐల రామకృష్ణ, పోరండ్ల సునీల్‌లు పేకాట ఆడుతుండగా వారిని పట్టుకుని వారి వద్ద 17150, ఐదు సెల్‌ఫోన్ లు, 52 ప్లే కార్డ్సను స్వాధీనం చేసుకొని ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు.

ఆయుష్ పీజీ వైద్య ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ

నవతెలంగాణ-మట్టెవాడ
రాష్ట్రంలోని ఆయుష్ పీజీ వైద్య సీట్ల భర్తీకి కాళోజి నారాయణ రావు ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏఐఏపిజిఈటీ-2022 పరీక్షలో అర్హత సాధించిన వారు దరఖాస్తుకు అర్హులు. పీజీ ఆయుర్వేదం, హెూమియో, యునానీ కోర్సులో కన్వీనర్ కోటా సీట్లను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. అర్హులైన అభ్యర్థుల నుండి ఆన్‌లైన్‌లో ఈ నెల 6న ఉదయం 9 గంటల నుంచి 13న సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఇతర సమాచారానికి యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని యూనివర్సిటీ వర్గాలు తెలిపాయి.

పేద విద్యార్థికి పుస్తకాల అందజేత

సీడబ్ల్యుసీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి



నవతెలంగాణ-తొర్రూరు

ప్రభుత్వ జూనియర్ కళాశాల తొర్రూరులో ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసిలో 434/440 అత్యధిక మార్కులు సాధించిన యార రిబ్కా నిరుపేద కుటుంబానికి చెందిన, ఈమెకు మహబూబాబాద్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి ఆర్థికంగా ప్రోత్సహిస్తూ ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ సహకారంతో పదివేల రూపాయలు విలువగల నీట్ పుస్తకాలను గురువారం కళాశాలలో అందించారు. ఈ పుస్తకాలు అందించిన దాత రెజీనా సిస్టర్‌కి వారి దృష్టికి తీసుకెళ్లిన డాక్టర్ నాగవాణికి ఎస్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నారాయణకి రిబ్కా తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ బాల బాలికలు చదువులో రాణించుటకు పేదరికం అడ్డు కాదని, అలాంటి వారిని ఇలా పెద్ద మనస్సుతో ఆదుకున్న ఆపద్బాంధవులను ఈ సందర్భంగా అభినందించారు.

ప్రాథమిక దశలోనే గుర్తించాలి : వనకర్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

ప్రాథమిక దశలోనే గుర్తించినట్లయితే కుష్టు వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చు అని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనకర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లెప్రసీ కేసు డిటెక్షన్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎల్సిడిసి సర్వేలో గుర్తించిన 219 మంది అనుమానిత వ్యాధి గ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వీటిలో మాటేడు, చర్లపాలెం గ్రామాల నుండి రెండు కేసులను గుర్తించినట్లు తెలిపారు. వీరికి మల్టీ డ్రగ్ థెరపీ, పాసి బాసిలరి చికిత్స అందించడం జరిగినది. వీరికి ఆరు నెలలు చికిత్స తీసుకుంటే వ్యాధి పూర్తిగా నయమవుతుందని తెలిపారు.ప్రాథమిక దశలో ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విజయ్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ యాకయ్య, జయమని, మోడల్ పర్సన్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించాలి

స్థానిక పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించిన తొర్రూర్ డీఎస్పీ



నవతెలంగాణ-నరసింహులపేట

మండలంలోని పోలీస్ యంత్రాంగం ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలని తొర్రూరు డిఎస్పి రఘు అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. తొలుత పోలీసు కవాతు, గౌరవ వందనం స్వీకరించి స్టేషన్లో ఉన్న పలు రికార్డులు, రిజిస్టర్లు, పెండింగ్ ఫైళ్లను ఆయన పరిశీలించి పోలీసులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో ఉన్న పోలీస్ సిబ్బంది ప్రభుత్వం అమలు చేస్తున్న సాంకేతిక విధానం పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్లూ కోర్టుగా పనిచేస్తున్న సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉంటూ 100 సేవలను ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సమస్యలను ఉన్నత అధికార దృష్టికి తీసుకెళ్లాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. నేరాల నియంత్రణకు తమ సేవలు అందించిన ఎస్సై మంగీలాల్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ, ఏఎస్ఐ వెంకన్న,హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, సంతోష్, పోలీసులు శ్రీనివాస్, రమేష్, యాకన్న, కిరణ్, మహిళా పోలీసులు మమత, కిరణ్ మై హోంగార్డ్ మోహన్‌లు పాల్గొన్నారు.

ప్రజలకు 24 గంటల వైద్య సదుపాయం

జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్



నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్ కేంద్రమైన చదువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇకనుండి ప్రజలకు 24 గంటల మెరుగైన ఉచిత వైద్య సదుపాయం అందించడమే లక్ష్యంగా కృషి చేస్తామని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శాఖను బలోపేతం చేస్తూ నూతన వైద్యాధి కారుల నియమామకంలో భాగంగా తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నలుగురు రెగ్యులర్ వైద్యులు విధుల్లో చేరినట్లు డాక్టర్ గుండాల మురళీధర్ తెలిపారు.దీంతో ప్రజలకు 24 గంటలు పూర్తి స్థాయి వైద్య సేవలు అందుతాయన్నారు.త్వరలో పోస్టుమార్టం ప్రారంభించడానికి సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.వైద్యులు సమయ పాలన, అంకిత భావంతో పనిచేసి కేటాయించిన లక్ష్యాలను అధిగమించాలని ఆయన కోరారు. అనంతరం మండల వైద్యాధికారిణి డాక్టర్ మిరాజ్ మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉండేలా సేవలు అందించాలని కోరారు. నూతనంగా విధులు చేపట్టిన డాక్టర్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మీరజ్, డాక్టర్ జ్వలిత, డాక్టర్ నందనాదేవి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మానస తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మహాసభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-బయ్యారం


మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జనవరి 11న బెంగళూరులో జరిగే ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి దుప్పల్లి అనిల్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని ఇప్పటికీ వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం బెంగళూరులో జరిగే జాతీయ మహాసభను విజయవంతం చేయాలని, మండలం నుంచి భారీ సంఖ్యలో మాదిగలు తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ శాగంటి రమేష్ మాదిగ మాట్లాడుతూ మాదిగలను కేంద్ర ప్రభుత్వం 8 సంవత్సరాలుగా నమ్మించి మోసం చేసిందని అన్నారు. వెంటనే ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మారెపాక శ్యామ్, లంజపల్లి నాగార్జున, సిద్ధార్థ, గణేష్, ఎంఎస్పి నాయకులు శ్రీను, రవి, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

గుండెంగా ఉపసర్పంచ్‌గా చీకటి పద్మ

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండలంలోని గుండెంగా ఉపసర్పంచ్ కందికస్వామి అనారోగ్యంతో మృతిచెందగా కొత్త ఉప సర్పంచ్‌గా గురువారం చీకటి పద్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోడ కిషన్ నాయక్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు చీకటి వీరన్న గౌడ్, మాజీ సర్పంచ్ చీకటి శ్రీనివాస్, వార్డు సభ్యులు భద్రు, జి. హనుమ, సునీత, పార్వతి, స్వరూప కంప్లి, కోఆప్షన్ సభ్యులు తేజావతు బాలు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బోడ బాలు నాయక్‌లు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ఎన్నికల వేళ, సంసిద్ధత పాటించాలని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నియోజక వర్గ పాలక్ వట్టిపల్లి శ్రీనివాస్, ప్రభారీ వేముల అశోక్ అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో గురువారం ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూత్ స్థాయి కమిటీ, శక్తి కేంద్రాలు, బలోపేతం చేస్తూ, గ్రాస్ రూట్ లెవెల్‌లో పార్టీని ముందుకు తీసుకెళ్ళి, ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు. బీఆర్ఎస్ చేస్తున్న అవినీతిపై పోరాటం చేయడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు. ఈ నెల 7న బూతు కమిటీ సమ్మేళనం నిర్వహిస్తామని, 282 బూత్ కమిటీలు, 6204 సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్, బొక్క ప్రభాకర్, మండలఅధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్లకు వేయింగ్ మిషన్లు అందజేసిన సర్పంచ్

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండలంలోని పలు అంగన్వాడి సెంటర్లలోని అంగన్వాడీ టీచర్లకు గూడూర్ గ్రామ సర్పంచ్ నునవత్ రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ అంగన్వాడి పిల్లల ఆరోగ్య రీత్య వేయింగ్ మిషన్ల కొరత ఉండడంతో అంగన్వాడీ టీచర్లు అడిగిన వెంటనే అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నీలోఫర్ ఆజ్మీ, సూపర్వైజర్ రాజేశ్వరి, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కలిసికట్టుగా విజయవంతం చేద్దాం

సర్పంచ్, వార్డు మెంబర్ కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఆహ్వానించాలి - మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-జనగామ

కలిసికట్టుగా పనిచేసి కంటి వెలుగు రెండో దశ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపు నిచ్చారు. ఇంటింటికి సర్పంచ్, వార్డు మెంబర్ వెళ్లి గ్రామస్తులను కంటి పరీక్షలు చేసుకునేందుకు ఆహ్వానించాలి అని చెప్పారు. ప్రజాప్రతినిధులు ఇది తమ కార్యక్రమంగా భావించి విజయవంతం చేయాలని కోరారు.తెలంగాణలో అంధత్వ నివారణ లక్ష్యంగా చేపట్టిన కంటి వెలుగు - 2 కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా సన్నద్ధత సమావేశం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధ్యక్షతన గురువారం జనగామ జిల్లా కలెక్టరు కార్యాలయంలో ప్రారంభమైంది. సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ఈ కంటి వెలుగు మొదటి విడతలో 4 లక్షల మందికి విజయవంతంగా పూర్తి చేసామన్నారు. రెండో విడతలో రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల మందిని టార్గెట్ పెట్టుకున్నాం అని తెలిపారు. జిల్లాలో 221 గ్రామాలు, 30 మున్సిపాలిటీలలో 26 టీమ్స్, 30 వైద్య అధికారులు పని పనిచేస్తుండగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ఎంత డబ్బు అయినా సీఎం కేసీఆర్ ఖర్చు చేయడానికి వెనుకాడడం లేదన్నారు. రేపటి నుంచి మండల సమావేశాలు నిర్వహించుకొని, ఇందులో ఏ రోజుల్లో ఎక్కడ క్యాంప్ అనేది నిర్ణయించాలన్నారు. ఈ సమావేశాలకు ఎమ్మెల్యే, జెడ్పీ, మండల స్థానిక సంస్థల ప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. అలాగే ఎంపీపీలు ఈ సమావేశాన్ని సమన్వయం చేస్తారన్నారు. ప్రతి కార్యక్రమంలో ఎమ్మెల్యే, జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజలకు ఇబ్బంది కలవకుండా సమయపాలన పాటించాలన్నారు. గ్రామసభలు నిర్వహించి కంటి వెలుగు కార్యక్రమంపైప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామ పంచాయతీకి వెయ్యి రూపాయలు ఖర్చు కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా ఇస్తున్నారన్నారు.



జనగామ జిల్లా నంబర్ వన్ రావాలి...

గ్రామాలలో ప్రచార నిమిత్తం ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం ఉన్న రోజు ఉపాధి హామీ పనులను బందు చేయాలన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా ఈ కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం ఎలాంటి డివేషన్స్ లేకుండా స్థానిక ప్రజాప్రతినిధులు ఎంపీడీవోలు, ఎంపీపీలు, ఎంపీవోలు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్థాయిలో అందరి భాగస్వామ్యం చేసుకొని క్షేత్రస్థాయిలో ఫ్లెక్సీలు, బ్యానర్లతో ప్రచారం కల్పించి అధిక స్థాయిలో వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మోడల్ కంటి పరీక్షల కేంద్రాన్ని పరిశీలించారు.

ఈ సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కష్ణా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీమతి పోకల జమునా లింగయ్య, డీసీపీ సీతారాం, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పూసం రామారావుకు విప్లవ జోహార్లు

జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య

నవతెలంగాణ-బయ్యారం

ప్రతిఘటనా పోరాట దళాల్లో 10 సంవత్సరాలకు పైగా పని చేసి తుది చివరి దాకా విప్లవ మార్గంలో పయనించిన పూసం రామారావు ప్రజల హృదయాలలో చెరిగిపోని స్థానం సంపాదించు కొన్నాడని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. గత నెల అనారోగ్యంతో మృతి చెందిన పూసం రామారావు స్మారక స్థూపాన్ని గురువారం కోయగూడెంలో ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. మండలంలోని కోయగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ ఉద్యమ కార్యకర్త పూసం రామారావు(ప్రవీణ్) అనారోగ్యంతో మృతి చెందాడని పేర్కొనడం జరిగింది.పూసం ముత్తయ్య, మంగమ్మల రెండవ కుమారుడైన రామారావు చిన్న తనంలోనే రహస్య దళాల్లోకి వెళ్ళాడని, అమరులు ఎల్లన్న, లింగన్నలతో పాటు అనేక మంది నాయకుల ప్రతిఘటనా దళాల్లో దళ సభ్యుడిగా పని చేశాడని, 10 సంవత్సరాలకు పైగా ప్రతిఘటనా దళాల్లో పని చేసిన ప్రవణ్ తనతో పాటు దళంలో పని చేసిన సంధ్యను ప్రేమ వివాహం చేసుకొన్నాడని పేర్కొన్నారు. బయటకు వచ్చిన తర్వాత కూడా నిత్యం విప్లవ రాజకీయాలను, ప్రజలను అంటిపెట్టుకొనే వుండేవాడని, 40 సంవత్సరాలు కూడా నిండని ప్రవీణ్ మరణం చాలా బాధాకరమని, స్వార్థం, అవకాశ వాదం రాజ్యమేలుతున్న ఈ రోజులలో ప్రవీణ్ లాంటి రాజకీయ దృఢత్వం, ప్రజలు, ప్రజా ఉద్యమాలపై ప్రేమాభిమానాలు కలిగిన వాళ్ళు అరుదుగానే కనిపిస్తున్నారన్నారు. ఆయన మృతి పట్ల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తీవ్ర సంతాపాన్ని వ్యక్త పరుస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నదని అన్నారు. ఆదివాసీ, పీడిత ప్రజల విముక్తికి ఏకైక మార్గ మైన నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడానికి పూనుకోవడమే ప్రవీణ్‌కు అర్పించే నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ, జిల్లా, నాయకులు మోకాళ్ళ మురళీ క్రిష్ణ, సనప పొమ్మయ్య, మేకపోతుల నాగేశ్వరరావు, గంగారపు బిక్షం, తొగరు కొమరయ్య, పూనెం లింగన్న, మాధం శెట్టి నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ వాసం బుచ్చక్క, పూనెం రమేష్, క్రిష్ణ, పాషా, ఎట్టి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



పూసం రామారావుకు విప్లవ జోహార్లు...

మండలంలోని కోయగూడెం గ్రామంలో పూసం రామారావు (ప్రవీణ్) స్మారక స్తూపం వద్ద సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, పార్టీ డివిజన్ నాయకులు పూనెమ్ బిక్షంలు విప్లవ నివాళులర్పించి వారి కుటుంబానికి బంధుమిత్రులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలపడం జరిగింది. ప్రవీణ్ చిన్నతనం నుండే విప్లవోద్యమాలకు ఆకర్షితుడై పది సంవత్సరాలపాటు అజ్ఞాత దళాల్లో పనిచేస్తూ తను ఆడుతూ, పాడుతూ నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం కోసం జరిగే ప్రజా పోరాటాల్లో తన శక్తి మేరకు పనిచేశాడని తన మరణం తన కుటుంబానికే కాకుండా ఈ ప్రాంత విప్లవధ్యమానికి నష్టకరమని భావిస్తున్నట్లు తెలిపారు.



అభివృద్ధి నిరంతర ప్రక్రియ

వంగాలపల్లిలో రూ.29లక్షల అభివద్ధి పనులు

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలోని ప్రతీ గ్రామానికి ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా కేసీఆర్ పాలన సాగిస్తున్నారని, అభివృద్ధి నిరంతర ప్రక్రియని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య అన్నారు. చిల్పూర్ మండలం వంగాలపల్లి గ్రామంలో జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డితో కలిసి గురువారం పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేశారు. అనంతరం సర్పంచ్ ఆరూరి ప్రణీత అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ వినూత్నంగా పల్లెప్రగతి ప్రవేశపెట్టి రాష్ట్రంలోని 12769పంచాయతీలకు ప్రతినెలా ఒక్కొక్కరికీ 1632రూపాయలను అందిస్తూ, రూ.256 కోట్లు మంజూరు చేస్తున్నదని అన్నారు. రైతును రాజును చేయాలనే ఉద్దేశ్యంతో రైతుబంధు పేరిట ఎకరాకు ఏడాదికి 10వేల పెట్టుబడి సాయం అందిస్తూ , వ్యవసాయానికి 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్తు అందిస్తూ, గుంట భూముండి, రైతు చనిపోతే రైతుబీమా ద్వారా రూ. ఐదు లక్షల అందిస్తుందని అన్నారు. మిషన్ భగీరథ పథకం అమలు చేస్తూ, ఇంటింటికి త్రాగునీరు, మిషన్ కాకతీయలో రాష్ట్రంలో 46 వేల చెరువులను పునరుద్ధరణ చేయడమే కాకుండా, కాళేశ్వరం వంటి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ప్రాజెక్టు నిర్మించి 585 టిఎంసిల నీటిని నిల్వచేసి తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కుతుందన్నారు. అంతేగాక సబ్బండ వర్గాలకు న్యాయం కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ దేవస్థాన చైర్మన్, నియోజక వర్గ కో ఆర్డినేటర్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మండల ఇన్చార్జి పోలేపల్లి రంజిత్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రాజన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు - ఆహ్వానించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-బయ్యారం

మండలంలో నారాయణపురం గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డ్ మెంబర్స్, గ్రామ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ మండలం అధ్యక్షులు, వైస్ ఎంపీపీ తాతా గణేష్ ఆధ్వర్యంలో ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ సమక్షంలో ఎన్డీ పార్టీ నుండి 80 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణపురం సర్పంచ్ కోర్సం మాధవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టుగా తెలిపారు. నారాయణపురం గ్రామ ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీపై నమ్మకం ఉంచి పార్టీలో చేరినటువంటి ప్రతి కార్యకర్తకు అండదండగా ఉంటూ ముందుకు సాగుతామని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు గంగుల సత్యనారాయణ, రైతు సమన్వయ సమితి జిల్లా మెంబర్ కొండ్రెడ్డి సోమిరెడ్డి, ఆత్మ కమిటీ జిల్లా మెంబర్ శ్రీను నాయక్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు రేఖ ఉప్పలయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తిని రామ్మూర్తి, యూత్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, బాలయ్య, నరేష్, హరీష్, మంగ, యశోద, జగదీష్, నరేష్, మల్లయ్య, తారచందు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

8న జనగామకు జీప్ జాత యాత్ర



నవతెలంగాణ-జనగామ

జనవరి 3న ఖమ్మం జిల్లాలో ప్రారంభమైన ట్రాన్స్పోర్ట్ రంగం రాష్ట్ర సంఘర్ష యాత్ర అన్ని జిల్లాలు తిరుగుతూ జనవరి 8న జనగామ టౌన్‌కు వస్తున్న ట్రాన్స్పోర్ట్ కార్మికుల రాష్ట్ర సంఘర్ష యాత్రను జయప్రదం చేయాలనిఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ కార్మికులకు పిలుపు నిచ్చారు. గురువారం తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా కమిటీ సమా వేశం పోదల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బొట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, నూతన మోటారు వాహన చట్టం-2019ని సవరించాలని, కోరినచోట అడ్డాల స్థలాలు, పార్కింగ్ స్థలాలు ట్రాఫిక్ సిగ్నల్స్, ఏర్పాటు చేయాలని అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, పెంచిన ఓవర్ లోడ్ పెనాల్టీలు తగ్గించాలని, డిమాండ్ చేస్తూ జరిగే కార్మిక సంఘర్ష యాత్రలో డ్రైవర్లు రవాణా రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ జీపు జాత యాత్రలో తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేటు రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు యస్ వీరయ్య గారు, పుప్పాల శ్రీకాంత్ గారు పాల్గొంటున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ రంగం జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు విజేందర్, జిల్లా కోశాధికారి బూడిద ప్రశాంత్ జిల్లా కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఎద్దు రమేష్, పల్లెర్ల శంకర్, కుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

భాదిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రానికి చెందిన జీడికల్ దేవస్థాన ధర్మకర్త కారంపూడి శ్రీనివాస్‌కి ఇటీవల కంటి ఆపరేషన్, అపెండెక్స్ సర్జరీ అయి ఇంటి వద్ద ఉంటూ విశ్రాంతి తీసుకుంటుండగా గురువారం తెలంగాణ తొలి మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్.తాటికొండ రాజయ్య శ్రీనివాస్‌ని పరామర్శించారు. మండలంలోని కళ్లెం, గ్రామానికి చెందిన కళాకారుడు సిరిగిరి జాలయ్య తండ్రి నర్సయ్య మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలంలోని మాణిక్యపురం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు రాగం నగేష్ సోదరుడు రాగం కిష్టయ్య మరణించారు. వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రాజయ్య పరామర్శించారు. వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరి వెంట ఎంపిపి చిట్ల జయశ్రీ, సర్పంచ్ శ్వేత పూర్ణచందర్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, యూత్ మండల అధ్యక్షుడు శ్రీవారి, జనగామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు, మల్లేశం, ఎడ్ల రాజు, ధశరత, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి



నవతెలంగాణ-జనగామ

పట్టణంలో ఇండ్లు ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో3వేల మంది ఇండ్లు,ఇండ్లస్థలాలు లేని పేదలకు ఇవ్వాలని జనగామ సిపిఐ జిల్లా సమితి జనగామ తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సి.హెచ్.రాజారెడ్డి మాట్లాడుతూ గతంలో ఇందిరమ్మ ఇండ్లు,మొదటి విడత ఇండ్లు కట్టించి ఇచ్చారు,రెండో విడత ఇండ్ల నిర్మాణం అసంపూర్తిగా వదిలేశారన్నారు. పేదల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని,పేదలు పోరాడి సాధించుకోవాలని పిలుపు నిచ్చారు.మూడో విడుత అందరికి వచ్చేవిధంగా సుమారు 35ఎకరాల భూమిని సేకరించి అందులో సగం భూమిలో ఇండ్లు నిర్మించారు నేటికి పూర్తి అయిన ఇండ్లను లబ్ది దారులకు ఇవ్వడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో పాతూరి సుగుణమ్మ, అది సాయన్న, సొప్పరి సోమయ్య,మోటే శ్రీశైలం, చింతకింది అరుణ, మల్లేశం, చామకూర యాకుబ్, గోలనుకొండ నాగరాజు, కొత్త సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసమే ప్రభుత్వ పథకాలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరును ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎమ్మెల్యే రాజయ్య కరపత్రాలను ఓటర్లు అందజేస్తామని సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు దూసరి గణపతి అన్నారు. గురువారం మండలంలోని వనపర్తి, కిష్టగూడెం, గ్రామంలో తెలంగాణ తొలి మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే డాక్టర్.తాటికొండ రాజయ్య ఆదేశాను సరం క్లస్టర్ ఇన్చార్జిలు ఓటరు స్థాయికి వెళ్లి ఓటర్‌తో వ్యక్తిగతంగా ఇంటరాక్ట్ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మండలంలోని ఎనబావి గ్రామంలో అనునిత్యం నియోజకవర్గ ప్రజల మధ్యనే ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య చేస్తున్న కృషిని ఓటర్ కు అర్థమయ్యే విధంగా వివరిస్తూ కరపత్రాల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీధర్, ఎంపిటిసి రాజిరెడ్డి, ఉప సర్పంచ్ పుట్ట సిద్దులు, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు, రాంచందర్, యువజన నాయకులు శాడ అశిష్ (బబ్లూ) గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామా బీఆర్ఎస్ పార్టీ

జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షులు పోకల శివకుమార్ గుప్తా



నవతెలంగాణ-రఘునాథపల్లి

అభివృద్ధికి చిరునామాగా భారత రాష్ట్ర సమితి పార్టీ ఉందని అన్ని రాష్ట్రాల ప్రజల చూపు కేసిఆర్ వైపే ఉందని జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షులుపోకల కుమార్ గుప్తా,బిఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు వారాల రమేష్ యాదవ్, ముసిపట్ల విజయ్, పార్టీ గ్రామాల ఇన్చార్జులు మట్టపెల్లి సునీత రాజు, తిపారపురమ్య బాబురావు, తిపారపు మమత అన్నారు. గురువారం మండలంలోని గోవర్ధనగిరి నిడిగొండ దాసన్న గూడెం రఘునాథపల్లి వివిధ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ఆదరణ కలిగిన నాయకుడు స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అని అన్నారు. అభివృద్ధి ప్రధాత రాజయ్యను మరోసారి గెలిపించేందుకు ఇప్పటినుండే ప్రచారానికి శ్రీకారం చుట్టామని వారు తెలిపారు. ఐదోసారి ఎమ్మెల్యే గా తాటికొండ రాజయ్యను గెలిపించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని వివరించారు. కార్యక్రమాలలో బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రాజేందర్ నాయక్, అడ్వకేట్ లోకుంట్ల సజన్ కుమార్, దుబ్బాకహరీష్ గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జి జోగు శ్రీకాంత్, ఆరూరి శ్రీనివాస్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-కొడకండ్ల

తాగుడుకు బానిసై భార్యా పిల్లలను చావలేక జీవితంపై విరక్తి చెంది తాగిన మైకంలో వావిలాల వెంకటేష్ (26) మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ సంపత్ రాజు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు తాడుకు బానిసై తాగిన మైకంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో బెడ్ రూమ్‌లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. మృతుని భార్య వావిలాల స్రవంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఈజీఎస్ డైరెక్టర్



నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో బ్లాక్ ఆఫ్ చౌరస్తా నుండి పెట్రోల్ బంక్ వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను ఈజిఎస్ డైరెక్టర్ అందే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణ కోసం నిధులు మంజూరు చేసినందుకు మండల ప్రజలు ఎంతగానో రుణపడి ఉంటారన్నారు. కొడకండ్ల మండల కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు మంజూరు చేయాలని మంత్రి గారిని కోరారు.

ప్రశంసా పత్రం అందుకున్న పోగు అశోక్



నవతెలంగాణ-కొడకండ్ల

ఉపాధ్యాయులకు రాష్ట్ర స్థాయిలో పరిశోధనా పత్రాల సమర్పణలో నిర్వహించిన పోటీల్లో నాలుగవ సారి ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఉపాధ్యాయ పరిశోధనా విభాగంలో ప్రశాసన పత్రం సాధించిన పోగు అశోకుని వరంగల్ జిల్లా కలెక్టర్ గోపి ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. ఇంకా మరిన్ని పరిశోధన విభాగంలో ముందంజలో ఉండాలని ప్రోత్సహించారు.

సొంత ఖర్చులతో గ్రామ అభివృద్ధి



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని మరియాపురం గ్రామన్ని తన సొంత ఖర్చులతో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చయడంలో అహర్నిశలు కష్టపడుతూ నిరంతర శ్రామికుడిలాగా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు, సర్పంచ్ బిరెడ్డి జార్జి రెడ్డి పనిచేస్తున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా గ్రామంలో గల నర్సరీ నుండి ఆగపేట వరకు రైతులు తమ తమ వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లడానికి ఉపాధి హామీ పనిలో ప్రతిపాదించిన మట్టి రోడ్డు మధ్యలో అడ్డుగా వాగు ఉన్నందున రోడ్ వేయుటకు ఇబ్బంది తలెత్తడంతో సర్పంచ్ వెంటనే స్పందించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది పడకుండా గ్రామస్తులు వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి రావడానికి తమ సొంత ఖర్చులతో నాలుగు పెద్ద సి మెంట్ మోరి పైపులను సొంత ఖర్చులతో తెప్పించి గురువారం రోజున వాగులో సర్పంచ్ ఆధ్వర్యంలో వేయడం జరిగింది. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

అధికారంలోకి రాగానే ధరలను అదుపు చేస్తాం : కాంగ్రెస్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తమ పార్టీ అధికారంలోకి రాగానే గ్యాస్ ధరల పెరుగుదలను అదుపు చేసి 500 కే గ్యాస్‌ను సరఫరా చేస్తామని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్, జిల్లా ఇన్చార్జి దుర్గారాణి అన్నారు. నిరంతర ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా మహిళా కాంగ్రెస్ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర ధరలు పెంచుతూ సామాన్యులు రోడ్డున పడేస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 450 లకు వచ్చిన గ్యాస్ సిలిండర్ బిజెపి ప్రభుత్వంలో పదకొండు వందల యాభై రూపాయ లకు అమ్ముతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్, మహిళా కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగాల కళ్యాణి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాములు జయ, మహిళా నాయకురాళ్ల విమల, వందన, పద్మ, రజని, కష్ణవేణి, అనిత, సుప్రియ గౌడ్, మల్లారెడ్డి, మహేందర్ రెడ్డి, బడికే కృష్ణ స్వామీ, కాముని శ్రీనివాసు, రవీందర్, ఐలయ్య, మేకల రమేష్ పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం - కుటుంబ సభ్యుల ఆందోళన

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో గత నవంబరు 25 న మైనర్ బాలిక సం(15) కిడ్నాప్‌కు గురి అయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. వారి బంధువులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపిసి గ్రూపు మొదటి సంవత్సరం చదువుతున్నదని, 2022 నవంబరు 25న కళాశాలకు వెళ్లి తిరిగి ఇంటికి రాక పోవడంతో అన్ని ప్రాంతాలలో వెతికినా నేటికి ఆచూకి లభించ లేదని తెలిపారు. దీని పై స్థానిక పోలీసులకు నవంబరు 26 న ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నెల పది రోజులైన కిడ్నాప్‌కు గురి అయిన బాలిక ఆచూకిని పోలీసులు కనుగొన లేదని. ఇప్పటికైనా పోలీసు అధికాలు బాలిక ఆచూకి కనుగొని క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చాలని వేడుకుంటున్నారు.

నిజం నవతెలంగాణ నైజం : ఏసీపీ



నవతెలంగాణ-ఆత్మకూర్

నాటి నుండి నేటి తరం వరకు నిజాన్ని నిర్భయంగా రాసేది నవతెలంగాణ నైజం అని పరకాల ఏసీపీ జూపల్లి శివరామయ్య అన్నారు. గురువారం నూతన 2023వ సంవత్సరం నవతెలంగాణ క్యాలెండర్ ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో రిపోర్టర్ మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలెండర్ ఆవిష్కరణ ఏసిపి శివరామయ్య, స్థానిక సీఐ తౌటం గణేష్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భం ఏసీపీ,సీఐ గణేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజాశక్తి నుండి నవతెలంగాణ వరకు దినదినాభివద్ధి చెందుతున్న కాలానికి అనుగుణంగా ఎదుగుతూ నిజాన్ని నిర్భయంగా వ్రాస్తూ ప్రజలను మెప్పించడమే 'నవతెలంగాణ' నైజం అని అన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చేసే సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలను ప్రజా సమస్యలను సైతం వెలుగులోకి తెస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నవతెలంగాణ పత్రిక నిలుస్తుందని అన్నారు.

నాబార్డ్ ఆధ్వర్యంలో కాకతీయ గ్రామీణ కళామేళ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ గ్రామీణ కళామేళ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేళాలో 70మహిళా సంఘాలు తమ ఉత్పత్తులను ప్రారంభించాయి. బ్యాంకు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తిలో చిరు ధాన్యాలు ఉత్పత్తులు, చేనేతవస్త్రాలు, గోదారితో ఉత్పత్తులు చూపరులను ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో ఎల్ చంద్రశేఖర్, చైతన్యరవి, నాబార్డ్ డీడీఎం వెంకటేశ్వర్లు, ఏడి భవాని, డీపీఎంలు ప్రకాష్, ఎల్‌డీఎంస్ బ్యాంకర్స్ మెప్మా ఇండస్ట్రీ డిపార్టెమెంట్స్, మారి స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ వెంకట్, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇనుగాలను కలిసిన మండల నాయకులు

నవతెలంగాణ-నడికూడ



కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని హన్మకొండలోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బుర్ర దేవేందర్‌గౌడ్ మాట్లాడుతూ మాపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు ఎల్లవేళలా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఇనుగాలను కలిసిన వారిలో నడికూడ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ మలహల్‌రావు, రాయపర్తి ఎంపీటీసీ శ్రీలతమల్లారెడ్డి, పట్టణ సీనియర్ నాయకులూ ఎక్సరే శ్రీనివాస్, రాయిడి జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయాలను ముందు తరాలకు అందించాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాలకు అందించవలసిన బాధ్యత మనందరిపై ఉందని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పరిమళ గోవర్ధన్ రాజ్ అన్నారు. 19వ డివిజన్ కాశీబుగ్గలో గురువారం డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ముగ్గులు వేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గోవర్ధన్ రాజు మాట్లాడుతూ కేవలం పల్లెలకే పరిమితమైన తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను పట్టణాలకు విస్తరించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. శని, ఆదివారాల్లో కూడా మహిళలకు మరిన్ని కార్యక్రమాలను నిర్వహించి బహుమతులు ప్రధానం చేయునట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు అజయ్, కోమాకుల రాజు, దేవేందర్, కటకం వర్ష, జ్యోతి, ఐద్వా నాయకురాలు శ్రీలత, ఉడుత సుజాత, ప్రేమలత, సుజాత, రమ్య, పద్మలు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం

నవతెలంగాణ-పరకాల



అనుదినం జన స్వరం ప్రజా గొంతుకగా నవ తెలంగాణ పత్రిక తోడ్పాటు అందిస్తుందని కెఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, డిజి యోధ ఐటి హబ్‌రూరల్ చైర్పర్సన్ కొక్కిరాల రాకేష్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని భూపాలపల్లి రోడ్డు మహమ్మద్ ఖాసిం తోట క్రికెట్ గ్రౌండ్లో కె ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న క్రమంలో నవతెలంగాణ క్యాలెండర్ ను డిజి యోధ ఐటి హబ్ రూరల్ చైర్పర్సన్ కొక్కిరాల రాకేష్ రావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవతెలంగాణ పత్రిక అనునిత్యం ప్రజల కొరకు ప్రభుత్వపాలన అధికారులకుఅనుసంధానంగా కర్తగా ఎంతో తోడ్పాటు అందించడంతోపాటు నిజం నిర్భయంగా వార్తలను అందించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరావు, జంగిలి వీరేష్ రావు, పంచగిరి హరిప్రసాద్, మహేష్ గౌడ్, క్రికెట్ క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ నిషేధిత నాటుసారా రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి 15 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ కే. జగన్నాధరావు తెలిపారు. సీఐ కథనం ప్రకారం. మండలంలోని కొప్పుల పెద్దకొడపాక గ్రామాల మధ్య నాటుసారా రవాణా చేస్తున్నారని పక్కా సమాచారం మేరకు రూటు వాచ్ చేస్తుండగా ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా 15 లీటర్ల నాటుసారా లభ్యమైనట్లు తెలిపారు. వాహనాన్ని నాటు సారాను స్వాధీనం చేసుకొని సూర్య నాయక్ తండ గ్రామానికి చెందిన బానోతు రవీందర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా నాటుసారాను రవాణా చేసిన, అమ్మకాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ జగన్నాధ రావు హెచ్చరించారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని జెడ్పీ ఎస్ ఎస్ పాఠశాల,లయోలా ఇంగ్లీష్ మీడియం స్కూల్,మండలం లోని కల్లెడ ఆర్ డి ఎఫ్ పాఠశాల, ఏనుగల్ లోని జెడ్పీ ఎస్ ఎస్ పాఠశాల విద్యార్థులకు గురువారం సత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా ప్రెసిడెంట్ రాజేశ్వరరావు, సేవాదళ్ ఇంచార్జి దామోదర్ రెడ్డి నాగుల అరుణదేవి, కామేశ్వర్ రావు,కన్వీనర్, ఇస్లావత్ తండా సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్ తదితరులు మానవసేవే మాధవసేవ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మండలం లోనే ఫస్ట్ ర్యాంకు సాధించిన జుంకజువ్వ అర్చనను ప్రశంసా పత్రం అందజేసి సన్మానించారు.అలాగే ఇట్టి పరీక్షలో పాసైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో బాగంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సన్మానించారు.

కామ్రేడ్ బీఎన్‌రెడ్డి శత జయంతిని జయప్రదం చేయండి

ఎంసీపీఐయూ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాస్ సావిత్రి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కామ్రేడ్ బీఎన్‌రెడ్డి శత జయంతిని ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎంసీపీఐయూ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాస్ సావిత్రి పిలుపునిచ్చారు. ఈనెల 9న హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ బీంరెడ్డి నరసింహారెడ్డి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ ఎంసీపీఐ (యు) హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేయూ క్రాస్ జంక్షన్ వద్ద గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా కామ్రేడ్ మాస్ సావిత్రి, జిల్లా కమిటీ సభ్యులు దామర సుదర్శన్‌లు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రపంచం గర్వించదగ్గ జరిగిన పోరాటం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని,ఈ పోరాటం పాతకాలం ప్యూడల్ పెత్తనాన్ని పెకిలింపజేసి భారత దేశ రాజకీయ సామాజిక వ్యవస్థ సమూలమైన మార్పుకు దారితీసిందని ఆ మహత్తర పోరాటం నడిపిన ఆరుగురు అగ్ర నాయకులలో కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ఒక్కరన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ సభ్యులు కేసరి ఇంద్ర, ఎండి సబిత, అలువాల జయ, బొక్క ఈశ్వర, బండారి ఎలీషా, దేవరకొండ జయ, బొచ్చు కల్పన, చిలువేరు నిర్మల, ఆరెపల్లి సుజాత, జన్ను మంజుల, దేవరకొండ రాజయ్య, ఎల్కటి రమేష్, మట్టెడ పద్మ, పులి సుధాకర్, మేకల సారంగపాణి, చిలువేరు శ్రీనివాస్, పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే అధికారులకు గుర్తింపు : ఎమ్మెల్యే సతీష్

నవతెలంగాణ-భీమదేవరపల్లి

ఉత్తమ సేవలతోనే అధికారులకు సమాజంలో గుర్తింపు పొందగలరని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ హెూమియోపతి వైద్యురాలు పదోన్నతిపై వెళుతున్నందున ప్రెస్‌క్లబ్, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం గురువారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ద్వారా హెూమియోపతి వైద్యురాలు డాక్టర్ గీతా రాణి మంచి సేవలు అందించారని అన్నారు దీర్ఘకాలిక రోగులకు మానసిక ధైర్యం కల్పిస్తూ ప్రజల మన్ననలు పొందడం గొప్ప విషయం అన్నారు అనంతరం డాక్టర్ గీతా రాణి ని ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లాపరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్, జెడ్పీటిసి వంగ రవి సర్పంచ్ మాడుగుల కొమురయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లిరాజిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు మండల సురేందర్ ఎంపీడీవో భాస్కర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తాళ్లపల్లి సురేందర్ ఉప సర్పంచ్ రఘు పాల్గొన్నారు.



శాయంపేట ఎంజేబీపీలో విద్యార్థికి అస్వస్థత

విధి నిర్వహణలో హెల్త్ సూపర్వైజర్ నిర్లక్ష్యం - ఆర్‌సిఓకు విద్యార్థి తండ్రి ఫిర్యాదు

గురుకుల పాఠశాలలో డిసిఓ విచారణ - ఆలస్యంగా వెలుగు చూసిన వైనం



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నడిపిస్తున్న గురుకుల పాఠశాలలో తన కుమారుడు చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకుంటాడని భావించిన తల్లిదండ్రులు, తమ పిల్లలను గురుకుల పాఠశాలలో చేర్పిస్తే అనారోగ్యం బారినపడినా హెల్త్ సూపర్వైజర్ పట్టించుకోక పోవడంతో పూర్తిగా నీరసపడగా, హెచ్ ఎస్ సమాచారం అందించడంతో విద్యార్థిని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించాడు. ఈ విషయమై ఆర్సిఓకు ఫిర్యాదు చేయగా బుధవారం డిసిఓ సరిత ఈ ఘటనపై విచారణ చేపట్టారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థి తండ్రి కుమార్ కథనం ప్రకారం జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ మండలం తాటికొండ గ్రామానికి చెందిన కుమార్ కుమారుడు మారపాక హరికృష్ణ ఎంజెబిపిలో సీటు రాగా మంగపేటలో చేర్పించాడు. ఈ ఏడాది గురుకుల పాఠశాలలో సరైన వసతులు లేక 240 మంది విద్యార్థులను శాయంపేట ఎంజెబిపి కి తరలించారు. గత ఏడాది డిసెంబర్ 8న తన కుమారుడు హరికృష్ణ అనారోగ్యం బారిన పడ్డారని ఫోన్లోసమాచారం అందించి వెంటనే తీసుకెళ్లాలని హెల్త్ సూపర్వైజర్ సరిత తెలిపినట్లు తెలిపారు. వెంటనే పాఠశాలకు చేరుకోగా పూర్తిగా నిరసించి ఉండడంతో తీసుకెళ్లి హనుమకొండలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించినట్లు తెలిపారు. పూర్తిగా తన కుమారుడు కోలుకున్నాగా విషయం సేకరించగా డిసెంబర్ 7న అనారోగ్యంగా ఉన్నానని హరికృష్ణ హెల్త్ సూపర్వైజర్‌కు చెప్పగా ఇంటికి వెళ్లడానికి సాకు చెబుతున్నావని, కొట్టి పంపించినట్లు తెలిపారు. దీంతో మరుసటి రోజు పూర్తిగా ఆరోగ్యం క్షీణించాక తోటి పిల్లలే తన కుమారుని మోసుకెళ్లి ప్రిన్సిపల్‌కు చెప్పడంతో తనకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. తన కుమారుడు పూర్తిగా డిహైడ్రేషన్ కు గురి అయ్యాడని, మరింత ఆరోగ్యం క్షీణించి జరగరానిది జరిగితే ఏమి చేసేవారని మండిపడ్డారు. ఇదే విషయమై ఆర్సిఓకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విద్యార్థి తండ్రి ఫిర్యాదు మేరకు బుధవారం డిసిఓ సరిత గురుకుల పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టి నివేదికను ఆర్సిఓకు సమర్పించినట్లు సమాచారం. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి చూసింది. ఈ విషయం బయటికి రాకుండా గురుకుల ఉపాధ్యాయ సిబ్బంది జాగ్రత్త వహించారు. ఇదే విషయమై పాఠశాల ప్రిన్సిపల్ రాజకుమార్ ను వివరణ కోరగా ఏడవ తరగతి చదువుతున్న హరికృష్ణ అనారోగ్యంబారిన పడడంతో హెల్త్ సూపర్ వైజర్ విద్యార్థి తండ్రికి సమాచారం అందించిందని, ప్రస్తుతం విద్యార్థి ఆరోగ్య పరిస్థితి కుదుటపడిందని తెలిపారు. విద్యార్థి పై హెల్త్ సూపర్వైజర్ చేయి చేసుకున్నది అవాస్తవమని తెలిపారు. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాం : రామ్ రెడ్డి (ఆర్ సి ఓ)లి విద్యార్థి తండ్రి ఫిర్యాదు మేరకు డిసిఓ తో గురుకుల పాఠశాలలో విచారణ చేయించాం. ఆమె నివేదిక సమర్పించగానే పాఠశాల సిబ్బంది తప్పిదం ఉన్నట్లయితే అందుకు బాధ్యులైన వారిపై మెమోలు జారీచేస్తాం. ప్రిన్సిపల్ సెక్రెటరీ ద్వారా తదుపరి చర్యలు తీసుకుంటాం.

ఎంపీ దయాకర్‌కు సన్మానం



నవతెలంగాణ-సుబేదారి

గురువారం టీఎన్ జీ ఓస్ భవన్ ను సందర్శించిన ఎం పి పసునూరి దయాకర్ ను హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని టీఎన్‌జీఓస్ భవన్‌లో సన్మానించామని జిల్లా టీఎన్‌జీఓస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ తెలిపారు. టీ ఎన్‌జీవోస్ ఉద్యోగులు ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి పసునూరి దయాకర్ మాట్లాడుతూ ఉద్యోగులు తన దష్టికి తీసుకు వచ్చిన ప్రతి సమస్యను పరిష్కారం కోసం కషి చేస్తానని పేర్కొన్నారు. టీ ఎన్ జీ ఓస్ యూనియన్ కు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరి వేణు గోపాల్,కేంద్ర సంఘం నాయకులు శనిగారపు శ్యామ్ సుందర్,రాము నాయక్,జిల్లా నాయకులు సలీం, చీకటి శ్రీనివాస్,ఆకుల రాజమౌళి, బింగిసురేష్,అశోక్,రామ్ ప్రసాద్, పైడిద్దరాజు, లక్ష్మిప్రసాద్, రమేష్, శ్రీనివాస్, రవి, భరత్, ప్రణయ్, వెంకన్న, రఫీ, సుధాకర్, నవీన్, అలీ, రాజేశ్వర్, ప్రణీత్, రవి బాబు, యాకూబ్ అలి తదితులున్నారు.

మల్లికాల్లిఖార్జునస్వామి హుండీ లెక్కింపు

నవతెలంగాణ-ఐనవోలు



ఐనవోలు మల్లికార్జున స్వామి వారి హుండీ ఆదాయం 2022 ఆగస్టు 30 నుండి 2023 జనవరి 5 వరకు రూ. 8 లక్షల 63 వేల 608 రూపాయలు రాగా వివిధ టికెట్స్ ద్వారా ఆదాయం రూ. 77 లక్షల 39వేల 894 రూపాయలు వచ్చినది. మొత్తం రూ.86 లక్షల 3 వేల 502 (టికెట్స్,హుండీ కలిపి) మిశ్రమ వెండి,బంగారం తిరిగి హుండీలో వేయనైనది.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, దేవాదాయ శాఖ పరిశీలకులు డి.అనిల్ కుమార్, ఐనవోలు ఎస్ ఐ వెంకన్న, శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర సేవ సమితి సభ్యులు మహబూబాబాద్ వారు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర జీప్ యాత్రను జయప్రదం చేయలి

నవతెలంగాణ-కాజీపేట

ట్రాన్స్ పోర్ట్ కార్మికుల రాష్ట్ర సంఘర్ష యాత్ర జనవరి 8న హనుమకొండ జిల్లాకు వస్తున్న సందర్భంగా యాత్రను జయప్రదం చేయాలని అల్ ఇండియా రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గాదె ప్రభాకర్ రెడ్డి జిల్లా కార్యదర్శి బొల్లారం సంపత్ కార్మికులకు పిలుపునిచ్చారు. కాజీపేట రైల్వే స్టేషన్ ఆటో స్టాండ్, రాంపూర్ ఇండస్ట్రియల్ ఏరియా లోని గూడ్స్ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో రవాణా రంగ కార్మికుల సంఘర్ష యాత్ర పోస్టర్ గురువారం ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా గాదే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,నూతన మోటారు వాహన చట్టం 2019 సవరించాలి,కార్మికులు కోరినచోట అడ్డాలు,పార్కింగ్ స్థలాలు ట్రాఫిక్ సిగ్నల్స్, ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాజీపేట రైల్వే స్టేషన్ ఆటో స్టాండ్ ప్రతాపరుద్ర అధ్యక్షులు నరహరి,కార్మికులు రాజు, రవి, చిరంజీవి, కుమారస్వామి,లక్ష్మణ్,రమేష్,వేణు,శేఖర్,మూర్తి, దాసు పాల్గొన్నారు.



గడ్డి మందు పిచికారి చేసిన వ్యక్తిపై ఫిర్యాదు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నర్సక్కపల్లి గ్రామ శివారులో సురావు శివరావు అనే రైతు భూమిలో వరి నారుపై సొంత సోదరుడు సూరావు రాజయ్య గడ్డి మందు పిచికారి చేశాడని శివరావు పరకాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సూరావు శివరావు తెలిపిన వివరాల ప్రకారం రాజయ్య నాపై కక్ష కట్టి నా వరి నారు పై గడ్డి మందు పిచికారి చేసి పంట నష్టం చేశాడని గత 35 సంవత్సరాల కింద వ్యవసాయ భూములు పంచుకొని ఎవరి జీవనం వారు కొనసాగిస్తున్నామని ఓర్వలేని రాజయ్య నాపై కక్షగట్టి వరి నాటు వేసే ముందు రోజే గడ్డి మందు పిచికారి చేశాడని, వరి నాటు వేసే రోజు పొలం వద్దకు వచ్చి చూసేసరికి వరి నారు మొత్తం ఎండిపోగా ఎవరు చేశారో తెలియక గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ నీ పిలిచి చూపించగా రాజయ్య నేనే గడ్డి మందు పిచికారి చేశాను నన్ను ఏం చేస్తారో చేసుకోండి అని దురుసుగా నాపై ప్రవర్తించాడని తెలిపారు. రాజయ్య కొడుకు క్రాంతి కుమార్ కానిస్టేబుల్ అనే ధైర్యంతోనే ఇలా చేశారని రాజయ్య పరకాల పోలీస్ స్టేషన్ లో శివరావు తన సోదరుడు రాజయ్య అతని కొడుకు క్రాంతి కుమార్ పై ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రమాదవశాత్తు పశుగ్రాసం దగ్ధం

నవతెలంగాణ-రాయపర్తి

ప్రమాదవశాత్తు పశుగ్రాసం దగ్ధమైన ఘటన మండలంలో చోటుచేసుకుంది వివరాలలోకి వెళితే స్థానికుల కథనం మేరకు... మండలంలోని జగన్నాధపల్లి శివారు కొత్త తండా సమీపంలోని వ్యవసాయ క్షేత్రాల వద్ద సంతోష్, తిరుపతికి సంబంధించిన ఎనమిది ఎకరాల పశుగ్రాసాని రెండు వాములుగా (గడ్డివాములు) ఏర్పరుకోగా గురువారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు దగ్ధమై మంటలు చెలరేగడంతో స్థానికులు గమనించి వర్ధన్నపేట ఫైర్ స్టేషన్కు సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన విచ్చేసి మంటలను అదుపు చేశారు. ఈఅగ్ని ప్రమాదంలో సుమారు 50 వేలు విలువ చేసే గడ్డి దగ్ధమైనట్లు తెలిపారు.

ఈనెల 7న ఆంగ్ల పోటీలు

నవతెలంగాణ-వేలేరు

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా), తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (టిఎస్ఎస్‌సిఇఆర్టి), భారతి ఫౌండేషన్ తో మండల స్థాయిలో ఈ శనివారం స్పెల్ విజార్డ్ , స్టోరీ టెల్లింగ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఎల్టా వేలేరు మండల కన్వీనర్ ఏ వెంకటేశ్వర్ రావు, కో-కన్వీనర్ జెడ్పిహెచెస్ వేలేరు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు రామంచ తబిత తెలిపారు. ఈ సందర్భంగా వారు వివరాలు వెల్లడిస్తూ మండల స్థాయిలో ఎంఈఓ కన్వీనరుగా ఉంటారని, ఎల్టా కమిటీలు సహకారం అందజేస్తాయన్నారు.విద్యార్థుల్లో భయాన్ని తొలగించేందుకు ఎల్టా పాఠశాల స్థాయి నుంచి పోటీలను నిర్వహిస్తోందన్నారు. ఆంగ్ల భాష గురించి, ఆంగ్లం అంటే ఉండే భయాలను తగ్గించడానికి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి సన్నాహక కార్యకలాపాలను నిర్వహించడానికి ఎల్టా ముందుకు వచ్చిందన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల్లో చదివే 8వ తరగతి మరియు 9వ తరగతి విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.మండల, జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు ఎల్టా యొక్క నిపుణుల బందం ఆన్లైన్లో శిక్షణనిస్తుందన్నారు. అన్ని పాఠశాలల్లోని విద్యార్థుల కోసం తొలిసారిగా కథలు చెప్పడం, అక్షర క్రమం(స్పెల్లింగ్) పోటీలు నిర్వహించడం జరుగుతుందని. పాఠశాల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులు 07-01- 2023 రోజున మండల కేంద్ర మైన జడ్.పి.హెచ్.ఎస్ వేలేరు నిర్వహించనున్నారన్నారు. మండలంలోని వివిధ హై స్కూల్స్ కు చెందిన విద్యార్థులను ఉదయం 9:30 గంటలకు వేలేరు పాఠశాలకు పంపించవలసిందిగా కోరారు.

దాడులను నిరోధించాలని సీపీకి వినతి

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ ఉమ్మడి జిల్లాలో మహిళలపై బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను దాడులను నిరోధించాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలుర్తి విజయ్‌కుమార్ అన్నారు. వరంగల్ జిల్లా ఇంటర్నేషనల్ మానవ హక్కుల సంఘం ఆర్గనైజేషన్ మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్రతో గురువారం పాలకుర్తి విజయ్ కుమార్ పోలీస్‌కమిషనర్ రంగనాథ్‌ను సంవత్సర శుభాకాంక్షలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను నిరోధించడానికి చట్టాలను కఠినంగా అమలు చేయాలని కోరారు. మహిళలపై వేధింపులకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

పీహెచ్‌సీలో క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-దామెర

దామెర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను గవర్నమెంట్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ జిల్లా కమిటీ అధ్యక్షులు కందకట్ల శరత్ బాబు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మంజుల, డాక్టర్ ఉషశ్రీ, డాక్టర్ వనజ, చేతుల మీదుగా కేక్ కట్ చేసి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శరత్ బాబు మాట్లాడుతూ ప్రతి పల్లె దవఖానాలో సెక్షన్ 42 ప్రకారం ఫార్మసిస్టును నియమించాలని అన్నారు. అర్హతకలిగిన ఫార్మసిస్టులకు ప్రమోషన్ కల్పించాలని కోరారు కాంట్రాక్ట్ పాతిపదికన పనిచేస్తున్న ఫార్మసిస్టులను రెగ్యులర్ చేయాలని అన్నారు. ఇప్పుడున్న పే స్కేల్ ను సవరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, అశోక్, ప్రకాష్ భాగ్యలక్ష్మి, కరుణా, మౌనిక, సుజాత తదితర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఆరేగుడెం రైతులు

నవతెలంగాణ-రాయపర్తి



దేవాదుల ప్రాజెక్ట్ కాలువ క్రింద భూములు కోల్పోతున్న అరేగుడెం రైతులు గురువారం పంచా యతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మర్యాద పూర్వకంగాకలిసి భూమినష్టంపరిహారం ఇవ్వాలని విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాలువ క్రింద భూమి కోల్పోతున్న రైతులకు అతిత్వరగా నష్ట పరిహారం డబ్బులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. దేవాదుల నీళ్ల మండలానికి తేవడానికి శాయశక్తులా కషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కాలువ పూర్తి అయినట్లు అయితే మండలంలోని గ్రామగ్రామనికి సాగు నీరు పుష్కలంగా అందుతుంది అని పేర్కొన్నారు. దాంతో రైతులు అధిక మొత్తంలో వ్యవసాయం చేసుకుంటూ ఆర్థిక ప్రగతి సాధించవచ్చు అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రతి ఒక్క పని సజావుగా సాగుతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్డీఓ మహేందర్ జీ, ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, తహశీల్దార్ కుసుమ సత్యనారాయణ, పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ జడ్పీటీసీ వంగళ నర్సయ్య, సర్పంచ్ పెండ్లి రజిని సుధాకర్ రెడ్డి, రైతులు బల్లకారి యాకయ్య, తుమ్మరపెల్లి రాజు, దేవరాజు, కుమారస్వామి, దనేంద్రం, సంజీవ, మోహన్ రెడ్డి, కమలాకర్, మహేందర్,యాకయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి టీఎల్ఎం మేళా

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్‌లో మండల స్థాయి టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ మేళాఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, జడ్పిటిసి సుమలత కరుణాకర్, మండల విద్యాశాఖ అధికారి రమాదేవి, గ్రామ సర్పంచ్ రవీందర్‌రావు, ఎంపీటీసీ అప్పం చేరాలు, హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. మండలంలోని 20 పాఠశాలల నుండి 60 మంది ఉపాధ్యాయులు 90 కి పైగా తమ ఎగ్జిబిట్స్ ప్రారంభించారు. ప్రారంభోత్సవ సమావేశానికి అధ్యక్షత వహించిన మండల విద్యాశాఖ అధికారి రమాదేవి మాట్లాడుతూ మెటీరియల్ తకృత్యాదార బోధనకు అనుకూలంగా టి ఎల్ ఎం తయారు చేసిన ఉపాధ్యాయులని మండల విద్యాశాఖ అధికారి అభినందించారు. నాణ్యమైన విద్య బోధించడానికి ఆకర్షణీయంగా ఆసక్తికరంగా తయారు చేయడానికి టి ఎల్ ఎం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మండల ఎంపీపీ అనసూర్య మాట్లాడుతూ గురువులు సరైన బోధన అందించినప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని అన్నారు. మండలంలోని పాఠశాలల్లో అరకుర వసతులు ఉన్న గొప్పగా విద్యాబోధన అందిస్తున్నందుకు ఉపాధ్యాయులని అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జీపీల్లో టెండర్ వ్యవస్థపై స్పష్టతనివ్వాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

గ్రామాలలో వీధిలైట్ల కొనుగోలు, మొరం పనులు,సీసీ రోడ్లకు 50 వేలకు పైగా దాటితే టెండర్లు వ్యవస్థ నిర్వహించారా లేదా నిర్వహిస్తే ఎన్నిసార్లు టెండర్ వ్యవస్థని అమలు చేశారు అని ఆర్టిఐ ద్వారా అడిగిన సమాచారాన్ని చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పర్వతగిరి రాజు మండల లోని పలు గ్రామాల కార్యదర్శులను కోరారు.గురువారం మండలంలోని అక్కంపేట, కొత్తగట్టు, మాట్లాడారు.పర్వతగిరి రాజు మాట్లాడుతూ ఆర్టిఐ ద్వారా కోరిన సమాచారాన్ని ఇచ్చి సామాన్య ప్రజలకు సాధికారత కనిపించేందుకు తీసుకువచ్చిన విప్లవాత్మక చట్టాల్లో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ)- 2005 ప్రజలకు సమాచార సేకరణలో ముఖ్య భూమిక పోషిస్తున్న ఆర్టిఐ చట్టాన్ని రక్షించాలని అన్నారు.అందరూ అధికారులు అధికార పార్టీ నాయకుల కొమ్ముకాస్తున్నారని అన్నారు. సమాచారం ఇవ్వనియెడల హైకోర్టును ఆశ్రయించి సమాచార చట్టాన్ని రక్షించడం కొరకు పోరాటం చేస్తామని అన్నారు.చట్టాలను ఉల్లంఘిస్తే ఇంతటి వారైనా మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పరికరాల వాసు,భయ తిరుపతి, బీసీ నాయకులు చిమ్మని దేవరాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు తనుగుల సందీప్, అలువాల రవి పాల్గొన్నారు.



మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం





నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

క్రీడలు శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు, మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాం బాబు అన్నారు. యువతను ప్రోత్సహించేందుకు కడియం ఫౌండేషన్ కడియం యువసేన ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్ మండలంలోని నమిలిగొండ గ్రామంలో క్రికెట్ టోర్నీ 23రోజులుగా కొనసాగుతున్నాయి. గురువారం సీనియర్ నాయకులు పెండ్లి మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి మల్కాపురం లక్ష్మయ్య, చెంచు రమేష్, హుస్సేన్ నాయక్, మేకలగట్టు సర్పంచ్ సంధ్య, కిరణ్ గౌడ్, వడ్లకొండ శివప్రసాద్, బంద కుమారస్వామి, రవి యాదవ్, వంగపండ్ల కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై టాసు వేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ముఖ్యంగా ప్రతీ ఏడాది కడియం ఫౌండేషన్ సహకారంతో నియోజక వర్గ పరిధిలో క్రికెట్, కబడ్డీ పోటీలు నిర్వహించి, క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి గుర్తింపు అందిస్తున్నదని అన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు అందిపుచ్చుకుని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న, నాయకులు నీల గట్టయ్య, బూర్ల శంకర్, బానోతు రాజేష్ నాయక్, గాదెపాక సుధాకర్ బాబు, అన్నెపు అశోక్, కోతి రాములు, ఎంపిటిసి రజాక్, దేవేందర్, నీరటి ప్రభాకర్, భూక్య రవి నాయక్, కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు ఎల్మకంటి నాగరాజు, ప్రవీణ్, యాట అశోక్, సంపత్ రాజ్, బూర్ల రాజు, అనీల్, డిజే రాజు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలపై మక్కువుంటే భవిష్యత్తు బాగుంటుంది

క్రీడలపై మక్కువుంటే భవిష్యత్తు బాగుంటుందని ఏసీపీ దురిశెట్టి రఘుచందర్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో గురువారం ఇంటర్ స్థాయి పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2022-23 పోటీల ప్రారంభోత్సవంలో ఏసీపీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ పోచయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి క్రీడల్లో రాణించడంతో పాటు మీ మీ ప్రాంతాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీఐ రాఘవేందర్, రాజ్ కుమార్, రామకష్ణ, నవీన్ కుమార్, మనోహర్, చంద్రశేఖర్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి, శ్రీనివాస్, పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

చిన్నగూడూరు : క్రీడలు శారీరక ధృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోదపడతాయని ఎస్సై బాదావత్ రవి అన్నారు. గురువారం మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో గల్లి గ్యాంగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ క్రీడాకారులకు క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. ఓడిన వాళ్ళు గెలిచిన వాళ్లను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు మూల మురళీధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి, గంగన్న, శ్రీను, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, యూత్ కమిటీ నిర్వాహకులు వంశీ, గౌతమ్, శ్రీను, ప్రవీణ్, సజన్ శ్రీకాంత్, శ్రీను, అనిల్, వరుణ్, సందీప్ తదితరులు ఉన్నారు.

ఇంగ్లీషు స్టోరీ టెల్లింగ్, స్పెల్ విజార్డ్ పోటీలు

నవతెలంగాణ-గూడూరు

ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన నిర్వహించబడుతున్న ఇంగ్లీషు స్పెల్ విజార్డ్ మరియు స్టోరీటెల్లింగ్ మండల స్థాయి పోటీలు విజయవంతం చేయాలని గూడూరు లాంగ్వేజ్ మండల శాఖ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ కన్వీనర్ డాక్టర్ పుల్సం సాంబయ్య తెలిపారు. ఈ కార్యక్రమం బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరులో నిర్వహించబడును. కావున అన్ని ఉన్నత పాఠశాల స్థాయిలో సెలెక్ట్ కాబడిన 8వ, 9వ తరగతుల నుండి స్పెల్ విజార్డ్ నుండి ఇద్దరు మరియు స్టోరీ టెలింగ్ నుండి ఇద్దరు చొప్పున ప్రతి ఉన్నత పాఠశాల నుండి మొత్తం నలుగురు పాఠశాల స్థాయి విన్నర్స్ డాటాతో పాటు ఒక ఇంగ్లీషు గైడ్ టీచర్ 7వ తేదీ శనివారం రోజున ఉదయం 10.00 గంటలకు గూడూరు బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు హాజరయ్యే విధంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చొరవ చూపాలని తెలిపారు.

కొత్తగూడ : ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7న మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించే ఆంగ్ల ప్రతిభా పోటీలను విజయవంతం చేయాలని ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ నెల్లుట్ల భాస్కర్, కో కన్వీనర్ ఎండి మస్తాన్ లు అన్నారు.గురువారం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 8,9వ తరగతుల విద్యార్థులకు ఇంగ్లీష్ స్పెల్ విజార్డ్ స్టోరీ టెల్లింగ్ టెస్టను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

తొర్రూరు : తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ మరియు భారతి ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో ఈనెల 7న మండల స్థాయి స్పెల్ విజార్డ్ మరియు స్టోరీ టెల్లింగ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఈఎల్‌టిఏ) తొర్రూరు మండల కన్వీనర్ మంద వీరేశం, కో కన్వీనర్ కుమారస్వామి గురువారం మీడియాకు తెలిపారు.

నెల్లికుదురు: ఈనెల 7వ తేదీన మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల భాష పోటీలను నిర్వహించబోతున్నామని అందుకు మండలం నివేద ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉదయం 9 గంటలకు హాజరుకావాలని ఆంగ్ల భాష మండల కన్వీనర్ ఉపాధ్యాయుడు జావిద్ గురువారం తెలిపారు.

ఉపాధ్యాయ సంఘాల పాత్ర గొప్పది : మంత్రి సత్యవతి





నవతెలంగాణ-మహబూబాబాద్

విద్యా రంగంలో ఉపాధ్యయ సంఘాల పాత్ర చాలా గొప్పదని రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో పిఆర్‌టియు టిఎస్ నూతన క్యాలెండర్ డైరీని ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థుల శ్రేయస్సు, భవిష్యత్తు కోసం ఉపాధ్యాయ సంఘాలు పడుతున్న తపన ఎనలేనిది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షుడు సంక బద్రి నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి, కళ్లెం వెంకటరెడ్డి, భూక్య రామోజీ నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మురళీధర్ స్వామి, గుగులోత్ హాలియా నాయక్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం ఎస్ఎస్సి విద్యార్థుల ఉత్తీర్ణత కోసం సెలవు దినాల్లో కూడా సాయంత్రం 5:30 వరకు ప్రత్యేక తర్వాత నిర్వహించాలని ఇచ్చిన ఉత్తర్వులను సవరించాలని సెలవు దినాలను మినహాయించాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం మానుకోట డీఈఓ కార్యాలయంలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి రామారావుఆవిష్కరించారు. డీఈవో రామారావు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను సమర్థవంతంగా నిర్వహించి విద్యార్థులందరూ 100 శాతం ఉత్తీర్ణులు కావడానికి కృషి చేయాలని కోరారు. తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నదని వెంటనే ప్రభుత్వం స్పందించి బదిలీలు పదోన్నతులు ప్రక్రియను చేపట్టి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయులు బి.వెంకన్న. రాష్ట్ర కార్యదర్శి వీరభద్రప్రసాద్, ప్రమోద్ కుమార్, వివిధ మండలాల అధ్యక్షులు శ్రీనాథ్, డేవిడ్ రాజ్, రాజేష్, ఏ.సీ.జీ. మండల శ్రీరాములు. ఎంఈఓ బుచ్చయ్య పాల్గొన్నారు.

పాలకుర్తి : విద్యా రంగంలో ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిపిడిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని మానవ వనరుల కేంద్రంలో టిపిటిఎఫ్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని మండల నోడల్ అధికారి ఎస్. యాకయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా విద్యా సంవత్సరం ప్రారంభం నుండి నిరంతరంగా ఇస్తున్న అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పోగు వెంకట నరసయ్య, శేషగిరిరావు, షహె సుల్తాన్, ఇందిర, శ్రీనివాస్, అనల కుమారి, విజయ పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణుల సంక్షేమమే...
ప్రభుత్వ ధ్యేయం : మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి : నాయి బ్రాహ్మణుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం హనుమకొండ ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో పాలకుర్తి మండలానికి చెందిన నాయి బ్రాహ్మణుల క్యాలెండర్‌ను నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు గొల్లపల్లి సోమశేఖర్ ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు జిల్లెల్ల గణేష్‌తో కలిసి మంత్రి ఎర్రబెల్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల సంక్షేమంతో పాటు, ఉచిత విద్యుత్తు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కిందన్నారు. నాయి బ్రాహ్మణులకు అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ముక్కెర సోమయ్య, కార్యదర్శి జంపాల సోమేశ్వర్, కోశాధికారి జంపాల కృష్ణమూర్తి, కృష్ణ, రాజశేఖర్, శ్రీనివాస్, హరీష్, సాయి, శేఖర్, సోమన్న గణేష్, ఎం.స్వామి అంజయ్య, పి.సోమనారాయణ, జె.సంతోష్, శ్రీధర్ రామగిరి భరత్, లింగంపల్లి నరసన్న, మురళి, జంపాల రాజు, జంపాల అంజయ్య పాల్గొన్నారు.

గార్ల : తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక మండల పరిషత్ కార్యాలయంఆవరణలో గురువారం ఎంపిపి మూడు శివాజీ చౌహాన్, తహశీల్దారు ఇ.రాము, ఎంపిడివో రవీందర్, యూటిఎఫ్ మండల అధ్యక్షుడు మాచర్ల సుందర్ కుమార్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుందర్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ రంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న సంఘం యూటిఎఫ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జి.భద్రు నాయక్, మండల ప్రధాన కార్యదర్శి వి.భాస్కరరావు, నాయకులు శివరాం ప్రసాద్, డి.స్వర్ణలత, తులసీదాసు, జిల్లా కమిటీ సభ్యులు జె.సుశీల, బి.రాజేశ్వరి, మండల కమిటీ సభ్యులు షరీఫ్, సుజాత, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి గుగులోతు రాము అన్నారు. మండలంలోని కర్కాల ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పులి ముత్తిలింగం గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాలకు చెందిన విద్యార్థుల ఫోటోలతో కూడిన క్యాలెండర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో వినూత్న కార్యక్రమాల ద్వారా విద్యనందిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శేఖర్, ఉపాధ్యాయులు రాజేశ్వర్, గ్రామస్తులు సురేందర్, రాజలింగం, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

బామ్ సేఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-గూడూరు

సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా బామ్ సేఫ్ ఆధ్వర్యంలో గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల ఉపాధ్యాయురాలు మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్సిఓ రామ్ రెడ్డి, బామ్ సేఫ్ గజాతీయ నాయకులు భీమ్లా నాయక్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని, ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. 60 మంది మహిళ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సదానందం, జ్యోతిరావు పూలే పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, బామ్ సేఫ్ నిర్వాహకులు భూక్య సురేష్ నాయక్, ఎండి రహీం భాష, నాయకులు వీరన్న గోవర్ధన్లు పాల్గొన్నారు.





జాతీయ మహసభల జయప్రదం కోరుతూ టూ కే రన్

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 6-9 వరకు కేరళ రాష్ట్రంలో జరగనున్న ఐద్వా జాతీయ మహసభలను జయప్రదం చేయాలని ఐద్వా మండల అధ్యక్ష్య, కార్యదర్శులు మల్లెల నాగమణి, అలవాల సత్యవతిలు కోరారు. కేరళలో జరగనున్న ఐద్వా జాతీయ మహసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఐద్వా అధ్వర్యంలో పట్టణంలో టూకె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, టి.రమా, సిహెచ్.మౌనిక, కె.శోభ, సుజాత, పద్మ, లక్ష్మీ, ఉమా, అలివేలు, కల్పన పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-బయ్యారం

మండలంలో వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రమాదేవి తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. బయ్యారం పరిసర ప్రాంతాలలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయని, మీరు ఇల్లు వదిలి వేరే గ్రామానికి వెళ్ళినప్పుడు ఆ సమాచారాన్ని మీ గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ, బయ్యారం పోలీస్ వారికి తెలియపర్చగలరని పేర్కొన్నారు.



రాజ్ కుమార్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రానికి విచ్చేసిన లంబాడీల ఐక్యవేదిక లైవ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్‌ను టీఎస్ టిటిఎఫ్ నాయకులు గురువారం మర్యాదా పుర్వాకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ రవీందర్ నాయక్, ఐక్యవేదిక ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి బానోత్ జగదీష్ నాయక్, గార్ల, బయ్యారం మండల ఎఎన్ఎంలు, ఆశాలు కలిసి శాలువా మరియు పూల మాలతో సన్మానించి, జాతి కోసం చేసిన ఉద్యమాలను గుర్తు చేస్తూ, అదే అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తూ పేద ప్రజలకు సేవలు అందించాలని, ఇంకా అంచలంచెలుగా ఎదుగుతూ జాతీ సేవా చేయాలని ఆకాంక్షించారు.

పాఠశాలకు సౌండ్ స్పీకర్ బాక్స్ బహుకరణ



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని గాజుల గట్టు గ్రామం పార్టీ మీది గూడెం పాఠశాల ఉపాధ్యాయుడు వాంకుడోత్ గోపీనాథ్ 18 వేల రూపాయల విలువ చేసే సౌండ్ బాక్స్‌ను పాఠశాలకు గురువారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిలుగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి, మండల వైస్ ఎంపీపీ ఆరవీరన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, పాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు. సామాజిక కార్యక్రమాలలో భాగంగాఎంపీపీ ఎస్‌పాటి మీదిగూడెం పాఠశాల విద్యార్థులకు స్టేజి ఫియర్ పోగొట్టడానికి, ప్రార్థన చేసుకోవడానికి, సాంస్కృతిక కార్యక్రమాలలో పిల్లలు ఉత్సాహంగా పాల్గొనడానికి ఉపయోగపడుతుందని అన్నారు. పిల్లలను ప్రోత్సహించినట్లు ఉంటుందని, మా వంతుగా కూడా మీ పాఠశాలకు సహాయ సహకారాలు ఉంటాయని, పాఠశాలలో ఉన్న గదిలో ఫ్లోరింగ్ అయ్యే ఖర్చును మేమే భరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి మేడం పద్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

యాదవ మహాసభ అధ్యక్షులుగా పెరుగు వేణు యాదవ్

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ యాదవ మహాసభ మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులుగా పెరుగు వేణు యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో పట్టణ యాదవ సంఘ భవనంలో జరిగిన సమావేశం తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజుయాదవ్ మాట్లాడుతూ యాదవులు హక్కుల కోసం పోరాటంతోనే ఏదైనా సాధ్యమవుతుందని, జిల్లా యాదవులు ప్రతి ఒక్కరూ జిల్లా యాదవ సంఘం అభివృద్ధి కోసం శ్రమించ వలసిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు నేతుల వెంకన్న యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షులు జిలుగుల ప్రవీణ్ యాదవ్,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్ద బోయిన రవి యాదవ్, గంద్రకోటి కుమార్ పాల్గొన్నారు.

దానాల్లో కెల్ల అవయవ దానం అత్యున్నతమైనది

జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్



నవతెలంగాణ-చిన్నగూడూరు

దానాల కెళ్ళ అవయవదాన అత్యున్నతమైనదని తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో అవయవ దాన అవగాహన పరుస్తూ మాట్లాడారు. నేత్ర దానంతో అంధులో వెలుగులు, అవయవ దానంతో అరిపోయే ప్రాణాలకు ఆయుష్‌ను, దేహ దానంతో భావి వైద్యుల పరిశోధనలకు ఉపయోగపడవచ్చు అని అన్నారు. ఎస్సై రవి మాట్లాడుతూ భారతదేశంలో 12 లక్షల మంది అంధులు ఇంతవరకు ప్రపంచాన్ని చూడలేక, నేత్ర దాతల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కిషన్, కానిస్టేబుళ్లు హైమా, రాము, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి అనిల్, సర్వర్ పాషా, రజనీ, డా.రాజేంద్రప్రసాద్, వీర్యా నాయక్, రవి, చంద్రు, వెంకటేష్, సుమన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల నిర్మాణం వేగంగా చేయాలి

చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో ఏర్పాటు చేస్తున్న విద్యుత్ స్తంభాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అధికారుల ఆదేశించారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలోని 19వ వార్డు రెడ్డి బజారు ఏరియాలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు కొరకు ఈరోజు విద్యుత్ అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. అలాగే అదే వార్డులో ఏర్పాటు చేసిన పిల్లల పార్కును పరిశీలించారు. పలు సూచనలు సలహాలు ఇచ్చి మరి కొంత మెరుగుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్, నంద రాథోడ్, లైన్ ఇన్స్పెక్టర్ దశరథం, చిదిరాల శరత్, నిమ్మల శ్రీనివాస్, కమలాకర్, లైన్ మెన్ శంశుద్దీన్ గోగుల రాజు గోనెగంటి జగన్ ఉన్నారు.

సంక్షేమ పథకాలు బీఆర్ఎస్‌తోనే సాధ్యం

మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య



నవతెలంగాణ-పెద్దవంగర

సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే అది బీఆర్ఎస్ తోనే సాధ్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్ అన్నారు. గురువారం రాజమన్ సింగ్ తండాలో సర్పంచ్ గుగులోత్ పటేల్ నాయక్, మండల అధికార ప్రతినిధి బానోత్ సోమన్న ఆధ్వర్యంలో గ్రామ బూత్ కమిటీలతో పాటుగా, 150 మంది ఓటర్లకు ఒక కన్వీనర్‌ను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారని తెలిపారు.పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు జాటోత్ కిషన్, పోచంపల్లి మాజీ సర్పంచులు గుగులోత్ పుణ్య నాయక్, గుగులోత్ బిక్య నాయక్, మండల ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు గుగులోత్ పంతులు, ఉపసర్పంచ్ జాటోత్ హరిసింగ్, ఖాసీం, భూక్య రవి, గుగులోత్ వీరన్న గుగులోత్ సేవాలాల్ వార్డు సభ్యులు గుగులోత్ సోమన్న, భూక్యా మంగ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

వేట వేంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో సంత

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 7న మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామ సమీపంలో ఉన్న శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సంత నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బానోత్ అమర్ చంద్, వైస్ చైర్మన్ బూడిద రాణిలు తెలిపారు. గురువారం స్థానిక ఆలయ ప్రాంగణంలో సంత నిర్వహణ గోడ పత్రికలను సంత నిర్వహకులు తునగర్ విజయ్, వెంకటేష్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సంత నిర్వహణ సౌకర్యం లేక మండల ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళాల్సిన పరిస్థితి ఉందని ఇప్పుడు అలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు అందుబాటులో ఉన్న సంతను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, స్థానికులు పాల్గొన్నారు.

రెగ్యులర్ కమిషనర్‌ను నియమించండి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీకి రెగ్యులర్ కమిషనర్ లేక అభివృద్ధి పనులపై పూర్తి స్థాయిలో పర్యవేక్షణ లేక అస్తవ్యస్తంగా ఉందని కావున రెగ్యులర్ కమిషనర్‌ను నియమించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. 2018 సంవత్సరంలో నూతనంగా ఏర్పడిన తొర్రూరు మున్సిపాలిటీకి మొదట ఎంపీడీవోగా పని చేస్తున్న గుండె బాబును ఇన్చార్జి కమిషనర్‌గా నియమించారు. నాలుగున్నర సంవత్సరాలుగా విధులు నిర్వహించిన ఆయన ఇటీవల నిధుల దుర్వినియోగం అభియోగంతో బదిలీ చేశారు. వెంటనే స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పని చస్తున్న కుమార్ ను ఇన్చార్జి కమిషనర్‌గా నియమించారు. అటు ఎంపీడీవో, ఇటు ఇన్చార్జి కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో సేవలు అందడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

అలాగే మున్సిపల్ కార్యాలయంలో సుదీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై దష్టి సారించాలని, రెగ్యులర్ కమిషనర్‌ను నియమించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కోరారు.

ప్రతీ అంశంపై అవగాహన పెంపొందించుకోవాలి

ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి



నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రతి విద్యార్థి ప్రతి సబ్జెక్టులోని ప్రతి అంశంపై అవగాహనను పెంపొందించుకునేందుకు విద్యార్థులకు కృషి చేయాలని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి స్థానిక ఎంపీటీసీ వెన్నాకుల వాణి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు హైస్కూల్లో మైరాడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కాటన్ కనెక్ట్ వారి సహకారంతో ప్రైమర్క్ సస్టైనబుల్ కాటన్ ప్రోగ్రామ్‌లో భాగంగా స్కూల్ ఆక్టివిటీ కార్యక్రమం గురువారం పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత అంశంపై వ్యాసరచన పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ మండల కోఆర్డినేటర్ రవీందర్‌తో కలిసి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పర్యావరణ పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించినట్లయితే ప్రతి ఇంటిలోని ప్రతి ఒక్క కుటుంబం ఆనందంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ బి.రాశి దర్గయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరాజయ్య, ఖలీల్ అహ్మద్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

విద్యార్థుల అల్పాహారానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కొత్తగూడ

కొత్తగూడ ఏజెన్సీ మండలంలోని పగుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు సుదూర ప్రాంతాల నుండి వస్తూ ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నందున గమనించిన జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సౌజన్య కుమార్తె అయినటువంటి లాస్యఏజెన్సీలో చదివే విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఆశిస్తూ విద్యార్థులకు అల్పాహారం నిమిత్తం పదివేల రూపాయలను ఆర్థిక సాయం అందించారు. ఆ ఆర్థిక సహాయంతో ఉపాధ్యాయులు అల్పాహారాన్ని గురువారం విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుమ్మడి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు భాస్కర్, సంపత్, సుమన్, సుధాకర్, వెంకటయ్య, కొమురయ్య, రాంబాబు, జుమ్యాలాల్, శ్రీనివాస్, పుష్పనీల, బేబీ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సఖి హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

సఖి హెల్ప్ లైన్ సెంటర్‌ను మండలంలోని వెలికట్టే గ్రామంలో ఏర్పాటు చేశారు గ్రామంలో గ్రామ సభ సమావేశంలో సర్పంచ్ పోసాని పుష్పలీల సంతోష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జెడ్పీ ఫోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామంలో సఖి హెల్ప్ లైన్ సెంటర్ ను సద్వినియోగం చేసుకొని ఏదైనా సమస్య వస్తే మహిళలు సఖి హెల్ప్ లైన్ సెంటర్ నెంబర్ 181 కాల్ చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ లీగల్ అడ్వైజర్, గ్రామ కార్యదర్శి రమేష్, ఉపసర్పంచ్ దీకొండ యాకన్న గౌడ్, ప్రధానోపాధ్యాయులు శీను బాబు, నాయకులు పోసాని రాములు, అనపురం వెంకన్న, కొమ్ము నరసయ్య, భూపతి కోటేష్, కారోబార్ రమేష్ చందర్, ఫీల్డ్ అసిస్టెంట్ కొమ్ము పద్మ, అంగన్వాడీ టీచర్లు శ్రీలత, శైలజ, రాజ్యలక్ష్మి మహిళా ప్రతినిధులు గ్రామపంచాయతీ సిబ్బంది మహిళలు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి వాలీబాల్ పోటీలు

బీఆర్ఎస్ నాయకులు సుందర్ రాంరెడ్డి

నవతెలంగాణ-దేవరుప్పుల

దయన్న సైన్యం ఆధ్వర్యంలో నిర్వహించబడే మండల స్థాయి వాలీబాల్ పోటీలు 12,13వ తేదీల్లో నీర్మాల గ్రామంలో జరిగే క్రీడలను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు సుందర్ రాంరెడ్డి పిలుపునిచ్చారు. ఆర్గనైజింగ్ టీం తెలుపబడిన నిబంధనలతో వచ్చే టీమ్స్ తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ మేడ కళ్యాణి వెంకటేష్, ఉపసర్పంచ్ ఎండి అన్వర్, పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ కూతాటి నర్సింహులు,మండల నాయకులు ఇంటి సంజీవరెడ్డి,రైతు కోఆర్డినేటర్ కాసర్ల దయాకర్ రెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇంటి మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎడ్ల రవి,గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేడ.విద్యాసాగర్, కాడబోయిన అయిలయ్య, సుదగాని సతీష్, మేడరామ్ దయాకర్ బండారి భాస్కర్ దయన్న యువ సైన్యం సభ్యులు వడ్లకొండ శ్రీకాంత్, మేడ బద్రి, కూతాటి రాము, నల్ల శ్యామ్ సన్, మేడ వెంకటేష్, మేడ కుమార్, నక్క శ్రావణ్ కుమార్, నల్ల మనోజ్ కుమార్, నల్ల ప్రణయ్ కుమార్ వడ్లకొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి



నవతెలంగాణ-తొర్రూరు

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఇస్తున్న శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ పాలకుర్తి నియోజకవర్గం కన్వీనర్ పంజా కల్పన కోరారు. స్థానిక అన్నారం రోడ్డు లోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో గురువారం ఉచిత శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎస్ఐ మరియు కానిస్టేబుల్ ఉచిత ఫిజికల్ ట్రైనింగ్ తీసుకున్న అభ్యర్థుల్లో 65 మంది ఎస్ఐ,79 మంది కానిస్టేబుల్స్‌గా... మొత్తం 144 మంది ఫిజికల్ ఈవెంట్స్ క్వాలిఫై అయ్యారని తెలిపారు. క్వాలిఫై అయిన ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ విద్యార్థులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి ఉషా దయాకర్ రావుల చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఫిజికల్ ఈవెంట్స్ లో క్వాలిఫై అయిన విద్యార్థులకు మేయిన్స్ కోచింగ్, గ్రూప్ 2,3,4, గురుకుల, జెఎల్ శిక్షణా తరగతులను ప్రారంభించామని తెలిపారు. కావున పాలకుర్తి నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులు అందరూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ శ్రీమతి ఉషా దయాకర్ రావులు ట్రస్ట్ ద్వారా కల్పించే ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ పాలకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ పంజా కల్పన కోరారు.

పశుమిత్రలకు వేతనం నిర్ణయించి పని భద్రత కల్పించాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు



నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పశు వైద్య ఆరోగ్య శాఖలో పశుమిత్రలగా సేవలందిస్తున్న వారిని గుర్తించి ప్రభుత్వం వేతనాలు ఇవ్వాలని పని భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన పశు మిత్ర యూనియన్ జిల్లా సమావేశానికి ఎండి నజీయా బేగం అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2500 మంది పశుమిత్రలు గత 8 సంవత్సరాల నుండి ఎలాంటి వేతనం తీసుకోకుండా పశు వైద్య ఆరోగ్య శాఖలో పశువులకు సేవలందిస్తున్నారని తెలిపారు. రైతులకు సంబంధించిన ఆవులు గేదెలు గొర్రెలు మేకలు జంతువుల ఆరోగ్య సమస్యలను రాత్రనకా పగలనకా రైతుల పిలువగానే వెళ్లి వ్యాక్సిన్‌లు, టీకాలు,నట్టల మందులు, వ్యాధి నివారణ చర్యలు చేపడుతున్నారు. ఇందులో ఎక్కువ మంది మహిళలే ఉన్నారని అన్నారు. ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటున్నది అని విమర్శించారు. ఇప్పటికీ వారికి వేతనం ఇవ్వాలని నిర్ణయించకపోవడం దారుణంఅన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పశు మిత్రలను గుర్తించి వేతనం ఇవ్వాలని పని భద్రత కల్పించాలని కోరారు.

నూతన జిల్లా కమిటీ ఎన్నిక

పశు మిత్ర సంఘం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా రాపర్తి రాజు,అధ్యక్షులుగా ఎండి నజీయాబేగం,ప్రధాన కార్యదర్శిగా బీ మంగ, ఉపాధ్యక్షులుగా చిలువేరు సంధ్య, ఎం మనీలా, సహాయ కార్యదర్శులుగా దూసరి శ్రావణి, కంకటి అనిత, కోశాధికారిగా నీలం సరళ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ సభ్యులుగా వై స్వప్న, ఎస్.అనిత, ఆర్.స్వప్న, సిహెచ్ కోమల, మంజుల, జె.సంధ్యారాణి, బి.రాజేశ్వరి, బి.స్రవంతి, జే.పద్మ పి.రాణి, కె.సంధ్య, 22 మందితో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు తెలిపారు.



బూత్ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచన్నపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి గారి అధ్యక్షతన బిజెపి ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జనగామ నియోజకవర్గ ప్రబారి హరిశంకర్ గౌడ్ మరియు జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 7వ తేదీన జరగబోయే 119 నియోజకవర్గాలలో బూతు స్థాయి సమ్మేళన సమావేశం జేపీ నడ్డా మరియు బండి సంజయ్ ఆధ్వర్యంలో వర్చువల్‌గా జరుగుతుందని బిజెపి నేతలకు దిశా నిర్దేశం చేశారు. కావున బచ్చన్నపేట మండలంలోని ప్రతి బూత్ స్థాయి కార్యకర్తలు నాయకులు మండల పదదికారులు రాష్ట్ర నాయకులు అధిక సంఖ్యలో జనగామ కేంద్రంలో జూబ్లీ గార్డెన్స్ లో నిర్వహించేటువంటి వర్చువల్ సమావేశాన్ని విజయవంతం చేయగలరని అన్నారు. నియోజకవర్గ ప్రబారి హరిశంకర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ఎప్పటికప్పుడు అడ్డుకోవాలని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికలలో గద్దె దించాలని ప్రతి బిజెపి కార్యకర్త సైనికుడు లాగా పని చేయాలని కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ కొంతం శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గద్ద రాజు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి,సోషల్ మీడియా ఇన్చార్జ్ ఉదయ్ కుమార్, బీజేవైఎం నియోజక వర్గ కన్వీనర్ నవీన్ కుమార్, జిల్లానాయకులు, రాములు, అంజయ్య, దబ్బగుంట పల్లి సర్పంచ్ ముక్కెర కర్నాకర్ రెడ్డి, కొడవటూర్ శైలజరమేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, మరియు బూత్ అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్‌తోనే అణగారిన వర్గాలకు న్యాయం



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితితోనే అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. గురువారం నియోజక వర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నిర్మాణ సదస్సు పైస రాజశేఖర్ మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలను రూపుమాపేందుకు రెండున్నర దశాబ్దా లుగా తెలుగు మీద నడుస్తున్న సామాజిక పరివర్తన ఉద్యమమే మాదిగ దండోరా ఉద్యమమని అన్నా రు. రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ల ఫలాలు అన్నికులాలకు జనాభా ప్రాతిపదికన పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో పార్లమెంట్ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టాన్ని ఆమోదించాలని డిమాండ్ చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి నిండా మోసం చేసిందని అన్నారు. ఈనెల11న బెంగుళూరులో జరగబోయే ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేశ్, జిల్లా ఇంఛార్జి ఇనుముల నర్సయ్య, జిల్లా కో- కన్వీనర్ ఇనుముల అనిల్, సీనియర్ నాయకులు ఏడవేల్లి సోమశేఖర్, మండల ఇంచార్జి చాడ ఏలీయా , గాదె శ్రీధర్, నలిమెల నాగరాజు, గోవిందు ఈసాక్, గుర్రం నవీన్, ఆరురి శ్రీనివాస్, నిర్మాల భాస్కర్, హరి క్రిష్ణ, శ్రావణ్ కుమార్ , రాజశేఖర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయునికి సన్మానం



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఉద్యోగాలకు ఎగనామం పెట్టి స్వంత పనులు చూసుకుంటున్న ప్రభుద్దులున్న ఈ కలికాలంలో ఒక్క రోజు కూడా సెలవు పెట్టకుండా ఓ ఉపాధ్యాయుడి విధులకు హాజరై పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న ఆయన పనితీరును ప్రజలు, అధికారులు మెచ్చుకుంటున్నారు. తన స్వంత పనుల కోసం, అనారోగ్యంతో బాదపడుతున్నా సంవత్సర కాలంలో ఒక్క రోజు కూడా విధులకు గైర్హాజరు కాకుండా పనిచేస్తున్న ఆ ప్రభుత్వ ఉపాధ్యాయుని పనితీరును చూసి తోటి ఉపాధ్యాయులు గర్వపడుతున్నారు. వివరాల్లోకి వెళితే...మండలంలోని భీమారం ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న గుండా ప్రభాకర్ అనే ఉపాధ్యాయుడికి కొంత వినికిడి లోపం ఉంది. అయినప్పటికి విద్యార్థులకు పాఠాలు చెప్పి ప్రయోజకులను చేయాలన్న ఉద్దేశ్యంతో నిత్యం పాఠశాలకు హాజరై తోటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఈ విద్యా సంవత్సరంలో ఒక్క రోజు కూడా విధులకు సెలవు పెట్టకుండా పనిచేసిన ఘనత కూడా ఈయనకే దక్కింది. ప్రతి ఒక్క ఉద్యోగి ప్రభాకర్‌ను ఆదర్శంగా తీసుకొని ఉద్యోగాలు చేస్తే మెరుగైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పలువురు పేర్కొంటున్నారు. విషయం తెలిసిన జిల్లా విద్యాశాఖ అధికారులు, పాఠశాల హెచ్ఎం సంధ్యారాణితో పాటు సాటి ఉపాధ్యాయులు ఆయన పనితీరు పట్ల అభినందించి సన్మానం చేశారు.

వీల్‌చైర్లు, దుప్పట్లు పంపిణీ



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ వరంగల్ 65వ డివిజన్ చింతగట్టు దత్త సాయి నిర్మయ మనోవికాస కేంద్రం ఆధ్వర్యంలో వికలాంగులకు వీల్ చైర్లు, దుప్పట్లు, బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వికలాంగులకు రూ.3వేల పెన్షన్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్షేమ కార్యక్రమాలు చెపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దత్త సాయి నిర్మయ మనోవికాస కేంద్రం ఫౌండర్ విజయలక్ష్మి, కార్పొరేటర్లు గుగులోత్ విద్యారాణిరాజునాయక్, సిరంగి సునీల్ కుమార్, శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ బిల్లా ఉదయ్‌రెడ్డి, వైస్ చైర్మన్ మల్లారెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ ఏరుకొండ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు యువరాజ్ పాల్గొన్నారు.



డిజీపీని కలిసిన సంపత్

నవతెలంగాణ- లింగాలఘనపురం

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపి గా నియమితులైన అంజనీ కుమర్‌ని ఆయన కార్యాలయంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మెన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సేవెల్లి సంపత్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి, పుష్ప గుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

నటరాజ్ కళానికేతన్ ఆధ్వర్యంలోసంక్రాంతి పండుగను పురస్కరించుకొని కేసముద్రం మండల స్థాయిలో నటరాజ కళానికేతన్ కేసముద్రం మండల స్థాయిలో విద్యార్థిని విద్యార్థులకు సజనాత్మకతను వెలికి తీయడానికి మండల స్థాయిలో వక్తత్వం, వ్యాసరచన మరియు పాటల పోటీలు నిర్వహించుచున్నాము. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు గురుకుల అన్ని మేనేజ్మెంట్ల హైస్కూల్ స్థాయి పాఠశాలలు 8 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చును. విద్యార్థులు-సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగం, వ్యాసరచన తెలంగాణ పండుగలు-ప్రస్తుత పరిస్థితులు, ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు పాటల పోటీలు, దేశభక్తి, దైవభక్తి, జానపద గేయములులి మధ్యాహ్నం 2.00 గంటల నుండి 3.30 జడ్పిహెచ్ఎస్, కేసముద్రం (విలేజ్‌లి) సిహెచ్. వెంకట్రాం నరసయ్య (అధ్యక్షులు) - 9440634768, బండారు నరేందర్ (కన్వీనర్) 9491618074 బహుమతి ప్రధానోత్సవం ఈనెల 15 న ప్రముఖ సినీ, టీవీ నటులచే ప్రధానం చేయబడును. ప్రతి పాఠశాల నుండి ఒక్కో విభాగానికి ఐదుగురు విద్యార్థులకు మించకుండా మాత్రమే పంపవలెను.

బండిపై ఎర్రబెల్లి ఆగ్రహం

నవతెలంగాణ-జనగామ

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకోవడం తప్ప బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి ఏమి తెలుసు అని రాష్ట్ర గ్రామీణ అభివద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభ సన్నివేశ సమావేశంలో పాల్గొన్న అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. బండికి ఏమి తెలుసు బండి అంటే గుండె అంటాడు గుండె అంటే బండ అంటాడు అని మంత్రి ఎద్దేవా చేశారు. చాతనైతే అబివృద్ధి పనులకు సహకరించాలి తప్ప అడ్డుకోవద్దని సూచించారు. కేంద్రం నుండి రావాల్సిన నిధులు రానివ్వకుండా రాష్ట్ర బిజెపి నాయకులు అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని మంత్రి ప్రశ్నించారు.కేంద్ర బిజెపి మంత్రి కిషన్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడడం సరైనది కాదన్నారు.సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారన్నారు. ఇప్పటికైనా బిజెపి విషయంలో రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం నుండి నిధులు తీసుకువచ్చి రాష్ట్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులకు సహకరించాలని మంత్రి సూచించారు.

ఇంటింటా ఆరోగ్య సర్వే

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మర్రి మిట్ట గ్రామ పరిధిలో గురువారం హెూమియో ఇంటింటా ఆరోగ్య సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో గూడూరు హెూమియో వైద్య అధికారి రజిత పాల్గొన్నారు. గ్రామంలోని ఇంటింటా సర్వే నిర్వహిస్తూ వారి యొక్క ఆరోగ్య పై సర్వే చేశారు సుదీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడు తున్న వారిని గుర్తించేందుకు వారికి కావలసిన హెూమియో మందులను అందజేస్తామని తెలిపారు. ఆరోగ్య సర్వేలో మనోహర్, అన్వర్, సంజీవయ్య, శైలజలు పాల్గొన్నారు.

లైన్స్‌క్లబ్ సభ్యుల సేవలు అభినందనీయం

రైతుబంధు జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

లయన్స్ క్లబ్ ఆఫ్ బచ్చన్నపేట ప్రెసిడెంట్ మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి ఆర్థిక సహాయంతో కేశిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో 113 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. ఈ ప్రోగ్రాంలో ఇర్రీ రమణా రెడ్డి రైతు బంధు జిల్లా అధ్యక్షులు, నరహరి సుధాకర్ రెడ్డి గ్లోబల్ ఎక్స్టెన్షన్ జిల్లా కో ఆర్డినేటర్ ఇ. ప్రతాప్ రెడ్డి పూర్వ రీజియన్ చైర్ పర్సన్, జిల్లా రాజేశ్వర్ జోనల్ చైర్ పర్సన్, చల్లా శ్రీనివాస్ రెడ్డి పీ జెడ్ సీ,ఎం. వెంకటేశ్వర్ రెడ్డి ప్రెసిడెంట్, బి.మల్లయ్య చార్టర్ ప్రెసిడెంట్, జీ.అంజయ్య, సర్పంచ్ దివ్య అరవింద్ రెడ్డి, ఏంపీటిసి వేణు, హరిప్రసాద్, డి.శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసు విచారణ చేపట్టిన ఏసీపీ దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలంలోని చిన్న రాంచర్ల గ్రామం పరిధిలో ఎస్సీ ఎస్టీ కేసు నమోదు కావడంతో. ఈ కేసును ఎసిపి దేవేందర్ రెడ్డి గురువారం గ్రామానికి వచ్చి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వివరాలను సేకరించిన ఏసిపి కేసు పై దర్యాప్తు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నర్మెట్ల సీఐ నాగబాబు, ఎస్సై సజన్ కుమార్ సర్పంచ్ ఖలీల్ బేగం, ఫిర్యాదు చేసిన బాధ్యులు కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై చొరవతో రోడ్డుకు మరమ్మతులు



నవతెలంగాణ-పెద్దవంగర

గతంలో కురిసిన వర్షాలకు చిన్నవంగర సమీపంలో భారీగా గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గురువారం ఎస్సై ఎస్కే రియాజ్ పాషా దగ్గరుండి రోడ్డుకు మరమ్మతులు చేయించారు. ఆర్అండ్‌బీ అధికారులు పట్టించుకోకపోవడంతో స్వయంగా పోలీసులే రంగంలోకి దిగారు. ప్రమాదాలకు నిలయంగా మారడంతో పోలీసులు గుంతలు పూడ్చారు. దీనిపై ప్రయాణికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే అరూరి రమేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణలో పేద ప్రజల సంక్షేమం కోసం పూర్తి భరోసానిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 65వ డివిజన్ పరిధి చింతగట్టు, దేవన్నపేట, మధు తండా, కోమటిపల్లి గ్రామాలకు చెందిన 14మంది లబ్ధిదారులకు రూ.4.04 లక్షల విలువగల సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు తెలంగాణ పభ్రుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి కింద చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుగులోతు దివ్యరాణిరాజునాయక్, సిరంగి సునీల్‌కుమార్, జక్కుల రజితశ్రీనివాస్‌యాదవ్, హన్మకొండ జిల్లా ఆత్మ డైరెక్టర్ పంజాల భూపాల్‌గౌడ్, నాయకులు ఏరుకొండ శ్రీనివాస్, చుంచు రవీందర్, పోలెపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ రాష్ట్ర 2వ మహాసభలను విజయవంతం చేయండి

జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఈ నెల 6, 7వ తేదీలలో కాకతీయ విశ్వవిద్యాలయంలో తెలంగాణ యూనివర్శిటీస్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సీఐటీయూ 2వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. శనివారం యూనివర్సిటీలో ఆకుతోట రాంచందర్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యూనివర్సిటీ ఉద్యోగ, కార్మికుల సమస్యలను చర్చించడం కోసం ఈ మహాసభలు వేదిక కానున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల నుండి 250 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని ఈ మహాసభలను జయప్రదం చేయడం కోసం ఉద్యోగులు, కార్మికులు సమిష్టిగా పనిచేసి హక్కుల సాధనకు కషి చేయాలని కోరారు. యూనివర్సిటీలకు గ్రాంట్లు ఇచ్చే దానిలో కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము మొండిగా వ్యవహరిస్తుందన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలో ప్రభుత్వాలు ముందుకు రావడంలేదని ఖాళీ పోస్టులు భర్తీ చేయకుండా విద్యార్థులకు ఏ విధంగా చదువులు చెబుతారని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు.యూనివర్సిటీలలో ఉన్న నాన్ టీచింగ్ లంసం, డైలీ వైస్, పార్ట్ టైం, కాంట్రాక్టు ఉద్యోగులు, కార్మికులకు గత ఐదు సంవత్సరాలుగా వేతనాలు పెంచడం లేదని తక్కువ వేతనాలతో యూనివర్సిటీ అధికారులు ప్రభుత్వము వెట్టిచాకిరి చేయిస్తుందని ఆయన దుయ్యబెట్టారు.

మేధావుల కేంద్రాలు అయిన విశ్వవిద్యాలయాల్లో కార్మిక హక్కులు హరించబడతున్నాయని, కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు కాకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్ర మహాసభల్లో ఖాళీ పోస్టుల భర్తీ, కనీస వేతనాల అమలు, కార్మిక చట్టాల అమలు కోసం పలు తీర్మానాలు చేస్తున్నామని తెలిపారు.

ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడి, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జే.వెంకటేష్, ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు. ఈ మహాసభల జయప్రదం కోసం యూనివర్సిటీ ఉద్యోగులు, ఉద్యోగ కార్మికులు, కార్మికులను కోరారు. ఈ సమావేశంలో కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల రవి, మెట్టు రవి, కచ్చకాయల చిరంజీవి, దేశిని రవి, మొగిలి, రాజేందర్, సంఘాల రాజు, పల్లం రాజు, ఎస్.శ్రీనివాస్, ఆర్.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.